01ATP21F_01ATP21F.qxd 21-01-2024 PM 10:55 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
సోమవారం 22 జనవరి 2024 పేజీలు : 04

జగన్ సుస్థిర పాలనకు నిదర్శనం గ్రామ సచివాలయాలు

- మన బిసిల పల్లకి మోస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి
- ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో మంత్రి ఉషాశ్రీ చరణ్

మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్, క్రికెట్ పోటీల విజేత జట్టుకు చెక్కును అందిస్తున్న దృశ్యం

పెనుకొండ, జనవరి 21 ప్రభాతవార్త

జగనన్న సుస్థిర పాలనకు నిదర్శనం గ్రామ సచివాలయాలు అని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషాశ్రీ చరణ్ అన్నారు. ఆదివారం పెనుకొండ మండలం మావటూరులో గ్రామ సచివాలయాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చరిత్రలో మైలురాయిగా మిగిలిపోయే వ్యవస్థ సచివాలయ వ్యవస్థ అన్నారు. బిసిల పల్లకి మోస్తున్న ఇండియన్ పొలిటికల్ సూపర్ స్టార్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. మరోసారి గెలిపించుకుని ముఖ్యమంత్రి చేసుకుందాం అన్నారు. తెలుగుదేశం పార్టీ పగటి కలలు కంటోందని వచ్చే ఎన్నికల్లో భూ స్థాపితం అవుతుందని ఆమె జోష్యం చెప్పారు.

ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో మంత్రి ఉషాశ్రీచరణ్, హిందూపురం ఎంపి అభ్యర్థి శాంత :

పెనుకొండ మండల పరిధిలోని మావటూరు గ్రామంలో రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మ ంత్రి పెనుకొండ నియోజకవర్గం వైఎస్ఆర్‌సిపి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉషాశ్రీచరణ్ ఆత్మీయ పలకరింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. మంత్రితోపాటు హిందూపురం పార్లమెంట్ వైఎస్ఆర్‌సిపి ఎంపి అభ్యర్థి జోలదరాశి శాంత పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి :

మావటూరు గ్రామంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. పోటీల్లో గెలుపొందిన పెనుకొండ జట్టుకు మావటూరు జట్టుకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. యువతకు క్రీడలు శారీరక, మానసిక సామర్థ్యం, నైపుణ్యాలను మెరుగుపరచుకోవడానికి దోహదపడతాయమన్నారు. యువత క్రీడల్లో రాణించాలన్నారు. గెలుపు ఓటములను సమానంగా స్వీకరించాలన్నారు. క్రీడల ద్వారా గొప్ప స్థాయికి ఎదిగిన వారి జీతాలను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరూ పోటీ తత్వాన్ని పెంపొందించుకొని జీవితంలో ఉన్నతమైన స్థాయికి ఎదిగి మంచిపేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గుట్టూరు శ్రీరాములు, ఎంపిపి గీతారామ్మోహన్‌రెడ్డి, మండల పార్టీ క న్వీనర్ నాగలూరు బాబు, నాయకులు, సుధాకర్‌రెడ్డి, జయశంకర్‌రెడ్డి, సర్పంచు నాగరాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల కాంగ్రెస్‌లో చేరికతో ఎవరికి నష్టం

- షర్మిలతో వైసీపీ ఓట్లకు భారీగా గండేనా..? - ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలితే టిడిపి, జనసేనలకు ఏ మేరకు నష్టం
- కాంగ్రెస్‌లో మళ్లీ చక్రం తిప్పనున్న ఎన్.రఘువీరారెడ్డి

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

వైఎస్ షర్మిల

ఎడారి ప్రాంతంలో మొక్కలు కూడా పెరగవు. పంటలు కూడా పండవు. అలాంటి ఎడారి ప్రాంతంలో నివాసం ఉండాలంటే కష్టంగా ఉంటుంది. రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్‌పరిస్థితి కూడా ఈ తరహాలోనే ఉంది. పల్లెల్లో, పట్టణాల్లో కాంగ్రెస్ జెండాలే కట్టేవారు కరువయ్యారు. పార్టీ కార్యక్రమాలు పేరుకు మాత్రమే. స్థానిక సంస్థల ఎన్నికలు మొదలు ఎమ్మెల్యే, ఎంపి స్థానాల వరకు కాంగ్రెస్ అభ్యర్థులు గెలవలేని పరిస్థితి నెలకొంది. ముఖ్య నేతలకు కూడా ఎన్నికల్లో డిపాజిట్లు రాని పరిస్థితి కాంగ్రెస్ పార్టీలో నెలకొంది. 2014 జూన్‌లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్‌గా విడిపోయింది. సమైక్య ఆంధ్ర కోసం ఆంధ్రప్రదేశ్‌లో పెద్ద ఎత్తున ఊరూవాడ ఉద్యమాలు చేసినా అప్పట్లో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని విభజించింది. రాష్ట్ర విభజనకు కాంగ్రెస్ కారణమని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు కోపంతో రగిలిపోయారు. 2014 ఎన్నికల్లో చంద్రబాబునాయుడు నేతృత్వంలో టిడిపి అధికారంలోకి రాగా, 2019 ఎన్నికలోల వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. రాష్ట్రం విడిపోయిన తర్వాత దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి తనయుడు వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి కొత్తగా పెట్టిన వైఎస్ఆర్‌సిపిలోకి కార్యకర్తల నుంచి నాయకుల వరకు కభారీ ఎత్తున తరలి వెళ్లడంతో వైసీపీ బలపడింది. కాంగ్రెస్ బలహీన పడింది. ఈ నేపథ్యంలో టిడిపి, వైసీపీ మధ్య రాష్ట్రంలో పోరు నడుస్తోంది. 2014, 2019 ఎన్నికల్లో ఒక్క ఎమ్మెల్యే, ఎంపిని కానీ కాంగ్రెస్ గెలవలేక పోయింది. 2019 ఎన్నికల్లో అనంతపురం జిల్లా కళ్యాణదుర్గం స్థానం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగిన మాజీ మంత్రి, అప్పటి పిసిసి అధ్యక్షులు ఎన్.రఘువీరారెడ్డి కూడా ఓడిపోవాల్సి వచ్చింది. ఆ ఎన్నికల్లో 3వ స్థానంలో రఘువీరారెడ్డి నిలిచారు. 30 వేల లోపే ఆయనకు ఓట్లు వచ్చాయి. కళ్యాణదుర్గం ప్రాంతాన్ని ఎంతో అభివృద్ధి చేశానని అయినప్పటికీ అక్కడ ఓడిపోవడంతో ఎన్.రఘువీరారెడ్డి నిరాశకు గురై కళ్యాణదుర్గంలో ఉన్న సొంత ఇంటిని అమ్మకాలు చేసి నీలకంఠాపురం వెళ్లినట్లు కాంగ్రెస్ అభిమానులు చెబుతున్నారు. ఆ ఎన్నికల్లో రఘువీరారెడ్డికి ఓట్లు వచ్చినట్లు రాష్ట్రంలో ఏ కాంగ్రెస్ అభ్యర్తికి రాలేదు. వందల్లో వేలల్లో ఓట్లు వచ్చిన వారు కూడా అభ్యర్థులు ఉన్నారు. దీనిని బట్టి దశాబ్ద కాలంలో ఏపి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి ఏ విధంగా బలహీన పడిందో అర్థం చేసుకోవచ్చు. కాంగ్రెస్ కార్యాలయాలు బోసిపోయి కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఉనికే ప్రమాదంగా రాష్ట్రంలో కనిపిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో దివంగత నేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కుమార్తె వైఎస్ షర్మిల, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఛీఫ్‌గా బాధ్యతలు తీసుకోవడం చర్చనీయాంశంగామారింది. బాధ్యతలు తీసుకున్న రోజే వైసీపీ, టిడిపిపై విమర్శలు గుప్పించింది. ఆ రెండు పార్టీలకు బిజెపితో ఉన్న లింక్‌ను ఎత్తి చూపింది. ప్రధానంగా తన సోదరుడైన సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై కూడా పెద్ద ఎత్తున విమర్శలు గుప్పించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ నేపథ్యంలో ఈ నెల 23వ తేది నుంచి రాష్ట్రంలో జిల్లాల్లో పర్యటించాలని వైఎస్.షర్మిల ఇతర కాంగ్రెస్ నాయకులు నిర్ణయం తీసుకోవడం చర్చనీయాంశంగా మారింది. రాయలసీమ జిల్లాల నుంచే షర్మిల పర్యటనను ప్రారంభించే అవకాశం ఉంది. షర్మిల కాంగ్రెస్ పగ్గాలు తీసుకోవడంతో వైఎస్ఆర్‌సిపితోపాటు తెలుగుదేశం పార్టీకి కూడా నష్టం జరిగే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. వైఎస్ కుటుంబంతో సంబంధం ఉన్నవారు పాత కాంగ్రెస్‌లో వారు మళ్లీ వైసీపీ నుంచి కాంగ్రెస్‌లోకి చేరితే వైకాపాకు ఒక మేర ఓట్లు గండిపడే అవకాశం ఉందని అభిప్రాయం ఉంది. అదే సమయంలో వైసీపీ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు వైఎస్ షర్మిల వల్ల భారీ ఎత్తున చీలిపోతే ఆ ప్రభావం తెలుగుదేశం-జనేన కూటమిపై పడే అవకాశం ఉందని పరిశీలకులు అభిప్రాయ పడుతున్నారు. షర్మిల రాక ఏ పార్టీకి ఏ మేర నష్టం అన్నది ఇప్పుడు చెప్పలేము. వైఎస్ షర్మిల కాంగ్రెస్‌పార్టీ పగ్గాలు తీసుకోవడం వల్ల కాంగ్రెస్ బలం మరింత పెరుగుతుందని పట్టణాలతోపాటు గ్రామాల్లో కూడా తాము పటిష్టం అయ్యేందుకు రాబోయే ఎన్నికల్లో ఉ పయోగపడుతాయని కాంగ్రెస్ వాదులు చెబుతున్నారు. ఇదే సమయంలో వైసీపీ, టిడిపిల్లో శాసనసభ, లోక్ సభ టికెట్లు రానివారు తమ పార్టీ వారిని ఆశిస్తున్నారని, టికెట్లపై అనుమానం ఉన్నవారు తమ పార్టీ నాయకులతో టచ్‌లో ఉ న్నారని కాంగ్రెస్ ముఖ్యులు చెబుతున్నారు. ఏది ఏమైనా షర్మిల కాంగ్రెస్‌లోకి రాక టిడిపి కంటే వైకాపాలోనే ఎక్కువ చర్చ నడుస్తోంది.

ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి పకడ్బందీ ఏర్పాట్లు..!

-స్వయం సహాయ సంఘాల మహిళలు పెద్దఎత్తున తరలిరావాలి -ఉరవకొండలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ బి.గౌతమి
-2,500 పోలీసులతో పటిష్ట భద్రత ఏర్పాటు చేస్తున్నామన్న ఎస్పీ -కలెక్టర్‌తో పలు అంశాలపై మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

జాతీయ రహదారి పక్కన సభాస్థలిలో చర్చించుకొంటున్న జిల్లా కలెక్టర్ బి.గౌతమి, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జిల్లా ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డితో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ బి.గౌతమి

ఉరవకొండ, జనవరి 21 ప్రభాతవార్త

ఈనెల 23న ఉరవకొండకు వస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతానికి పకడ్బందీ ఏర్పాటు చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ బి.గౌతమి తెలిపారు. ఆదివారం సాయంత్రం కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్‌రెడ్డితో కలిసి పట్టణంలోని జూనియర్ కళాశాల మైదానంలో హెలిప్యాడ్, పట్టణ శివారు జాతీయ రహదారిలో భారత్ పెట్రోల్ బంకు పక్కన సభా స్థలివద్ద ఏర్పాట్లను పరిశీలించి వివిధ శాఖల అధికారులకు పలు సూచనలు చేశారు. మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డితో ఏర్పాట్లపై చర్చించిన కలెక్టర్ ఎస్పీ అన్బురాజన్‌తో భద్రతా ఏర్పాట్లపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ బి.గౌతమి మీడియాతో మాట్లాడుతూ సీయం ఉదయం ప్రత్యేక విమానంలో పుట్టపర్తికు చేరుకొని అక్కడి నుండి హెలికాప్టర్‌లో ఉరవకొండకు చేరుకొని రోడ్డు మార్గాన సభా స్థలికి చేరుకుంటారన్నారు. వైఎస్సార్ ఆసరా పథకం కింద స్వయం సహాయక సంఘాల్లోని మహిళలకు 4వ విడత ఆర్థిక సాయం విడుదల కార్యక్రమంలో పాల్గొని మహిళలతో మాట్లాడుతారన్నారు. ఉరవకొండ నియోజకవర్గంతోపాటు దగ్గరలోని మండలాల నుండి మహిళలు పెద్దఎత్తున తరలివచ్చి కార్యక్రమంలో పాల్గొనాలన్నారు. సభాస్థలివద్ద ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్నాక్స్, తాగునీరు, భోజన సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ప్రజల నుండి వినతులు సేకరించడానికి ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎస్పీ కేకేఎన్.అన్బురాజన్ మాట్లాడుతూ 2,500 మంది పోలీసులతో సీయం పర్యటన బందోబస్తు నిర్వహిస్తున్నామన్నారు. రేపటి నుండి ట్రాఫిక్ ఆంక్షలు విధిస్తున్నామని అందరూ సహకరించి సీయం పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. వారి వెంట జెడ్పీ సీఈఓ వైఖోమ్ నిదియా దేవి, అనంతపురం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, అడిషనల్ ఎస్పీలు విజయభాస్కర్‌రెడ్డి, హనుమంతు, ఆర్డీఓలు శ్రీనివాసులురెడ్డి, రాణి సుస్మిత, డీఎస్పీ నరసింగప్ప, తహశీల్దార్ శ్రీధరమూర్తి, ఎంపీడీఓ అమృత్‌రాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెదేపా అధికారంలోకి రాగానే బిసిలకు ప్రత్యేక రక్షణ చట్టం

- జయహో బిసి బైక్‌ర్యాలీలో మాజీమంత్రి పల్లె - వైసిపి పలు కుటుంబాలు టిడిపిలోకి చేరిక

జయహో బిసి సభలో ఐక్యతా అభివాదం చేస్తున్న నాయకులు

తెదేపాలోకి చేరిన వారితో మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి

కొత్తచెరువు, జనవరి 21, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే బిసిల రక్షణ కొరకు ప్రత్యేక చట్టం తీసుకువస్తామని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం మండల పరిధిలోని నారేపల్లి గ్రామం నుండి జయహో బిసి బైక్ ర్యాలీని పెద్దఎత్తున ప్రారంభించగా, మహిళలు హారతులు పడుతూ, తెదేపా నాయకులు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. ఈ బైక్ ర్యాలీ మైలసముద్రం, కేశాపురం, కొడపగానిపల్లి, మైలేపల్లి, లింగారెడ్డిపల్లి, కొత్తచెరువుకు చేరుకున్నారు. అక్కడ ఎన్‌టిఆర్ విగ్రహానికి ఘనంగా నివాళులర్పించిన అనంతరం శ్రీకృష్ణదేవరాయ, కనకదాసు, అంబేద్కర్, వడ్డె ఓబన్న, వాల్మీకి విగ్రహాలకు పూలమాలలు వేసి ర్యాలీని తిరిగి ప్రారంభించారు. నాగిరెడ్డిపల్లి, ఇరగంపల్లి, తలమర్ల, మరుకుంటపల్లి, పోతులకుంట, అప్పలవాండ్లపల్లి, బైరాపురం క్రాస్, లోచర్ల మీదుగా శ్రీవిద్య ఫంక్షన్ హాలు వద్దకు చేరుకున్నారు. ఈ కార్యక్రమానికి తెదేపా ముఖ్యనాయకులు పల్లె రఘునాథ్ రెడ్డి, హిందూపురం పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, కుంటిమద్ది రంగయ్య, సామకోటి ఆదినారాయణ, పల్లపు రవీంద్ర, జనసేన నాయకులు పత్తి చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ, ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుండి రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, సంక్షేమ పథకాల పేరుతో ప్రజలపై ధరలమోత మోగిస్తున్నారని విమర్శించారు. బిసిలకు వెన్నెముకగా నిలిచింది తెలుగుదేశం పార్టీయేనని, బిసిల అభ్యున్నతికి ఎన్‌టిఆర్, చంద్రబాబు నాయుడు చేసిన సేవలు మరువలేనివన్నారు. జగన్ అధికారం చేపట్టాక బిసిల కార్పోరేషన్లను ఏర్పాటు చేసి నిధులు ఇవ్వకుండా నిర్వీర్యం చేశారన్నారు. టిడిపితో జనసేన జత కట్టడం శుభపరిణామమని, రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో వైసిపికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారన్నారు. అనంతరం కొత్తచెరువు, బుక్కపట్నం మండలాలకు చెందిన పలు కుటుంబాల వారు తెలుగుదేశం పార్టీలోకి చేరాయి. వైకాపా నాయకులు కాం ట్రాక్టర్ లక్ష్మీనారాయణతో పాటు ఆయా కుటుంబాల వారు తెదేపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి వారి పసుపుకండువాలు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

హిందూపురం నుండి పరిపూర్ణానందస్వామి పోటీ ?

- పొత్తు ఉన్నా..లేకున్నా బరిలోకి - ఇద్దరు పరిశీలకులతో సర్వే

హిందూపురం, జనవరి 21 ప్రభాతవార్త

హిందూపురం పార్లమెంట్ స్థానం నుండి శ్రీపరిపూర్ణానందస్వామి భారతీయ జనతాపార్టీ అభ్యర్థిగా బరిలో దిగేందుకు రంగం సిద్ధమవుతోంది. ఏపిలో టిడిపి-జనసేనతో బిజెపి పొత్తు వున్నా లేకపోయినా ఇక్కడి నుండి ఎంపి స్థానానికి పోటీ చేసేందుకు స్వామీజీ ఎంతో ఆసక్తి కనబరుస్తున్నట్లు విశ్వసనీ యవర్గాల సమాచారం. దశాబ్దాలుగా హిందూపురం ప్రాంతంలో బిజెపికి వివిధ సామాజిక వర్గాల్లో పట్టు వుంది. గతంలో ఇక్కడ జరిగిన పలు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులు సత్తా చాటారు. అంతేకాకుండా పలువురు ఆ పార్టీ నాయకులు క్రియాశీలకంగా బిజెపి కోసం అంకితభావంతో పనిచేస్తున్నారు. ఇదిలా వుండగా పరిపూర్ణానందస్వామికి ఇప్పటికే విశ్వహిందూపరిషత్, ఆర్ఎస్ఎస్‌ల ఆశీస్సులు కూడా లభించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఇద్దరు పరిశీలకులు హిందూపురంలో కొన్ని రోజులుగా పర్యటించి వివిధ వర్గాల వారితో అభిప్రాయసేకరణ జరిపారు. కాకినాడ శ్రీపీఠం మఠాధిపతి అయిన పరిపూర్ణానందస్వామి హిందూత్వం, సమాజంలోని అసమానతలపై ఎన్నో ఏళ్లుగా ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగానే అటు తెలంగాణ ఇటు ఆంధ్రప్రదేశ్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటనలు చేసి ఆధ్యాత్మిక, సామాజిక చైతన్య ప్రసంగాలతో ప్రజల్లో తనదైన ప్రత్యేక ముద్రను వేసుకున్నారు. హిందూపురంలో 2011లో పర్యటించి స్వామీజీ మరలా 2022 ఫిబ్రవరి నెలలో పర్యటించారు. శ్రీఛత్రపతి శివాజీ సేవా ట్రస్ట్ వ్యవస్థాపక అధ్ యక్షులు, స్థానిక బిజెపి నాయకులు కెవి చలపతి ఆహ్వానం మేరకు శ్రీఛత్రపతి మహారాజ్ జయంతి వేడుకల్లో ఇక్కడ హాజరయ్యారు. హిందూపురంతో పాటు మడకశిర, పెనుకొండ, కదిరి ప్రాంతాల్లో పరిశీలకులు పర్యటించి వివిధ వర్గాల వారితో అభిప్రాయ సేకరణ జరిపారు. రాష్ట్రంలో ఏ ప్రభుత్వం వున్నా కేంద్రంలో మాత్రం నరేంద్రమోడి నాయకత్వాన్ని తామంతా బలపరుస్తామని సర్వేలో మెజార్టీ వర్గాలు వారి ఎదుట అభిప్రాయం వ్యక్తం చేసినట్లు సమాచారం. అంతేకాకుండా బిజెపి తరుపున పోటీ చేస్తే పరిపూర్ణానందస్వామి గెలుపు గ్యారెంటీ అని కూడా ఆయా వర్గాల్లో ఏకాభిప్రాయం వెల్లడైనట్లు తెలుస్తోంది.

పరిపూర్ణానందస్వామి

చిరు కాదు సిరి ధాన్యాలు

- మన ఆరోగ్యం కోసం అవగాహన కల్పించాలి
- పెద్ద నగరాల్లో చిరు ధాన్యాల ప్రాధాన్యత పెరిగింది
- పల్లెల్లో ఇంకా ఎక్కువ తెల్ల బియ్యం తింటున్నారు
- అనంత చిరు ధాన్యాల పండుగలో వక్తలు

మాట్లాడుతున్న గుంటూరుకు చెందిన చీఫ్ సైంటిస్ట్ చంద్రమోహన్‌రెడ్డి

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

చిరు ధాన్యాలు కంటే తక్కువన్న భావన ఉందని, అది అందరూ అనుకున్నట్టు చిరు ధాన్యాలు కాదు.. సిరి ధాన్యాలు. అని వక్తలు పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని ఆర్ట్స్ కళాశాల మైదానంలో చిరు ధాన్యాల పండుగ పేరుతో పలు స్వచ్ఛంద సంస్థలు సంయుక్తంగా నిర్వహిస్తున్న మేళా ఆదివారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు వివిధ రకాలైన గ్రామీణ సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. అదే విధంగా వివిధ రకాల చిరుధాన్యాలతోపాటు, చిరుధాన్యాలతో చేసిన వంటకాల రుచులు అక్కడ లభించాయి. ఆదివారం సెలవు కూడా కావడంతో అనేక మంది నగరవాసులు ఈ మేళాలోకి వచ్చి ఆసక్తిగా తిలకించారు. కొన్ని రకాల వంటల రుచులను కూడా చూశారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలువురు ప్రముఖులు పాల్గొని తమ సందేహాలను ఇచ్చారు. ఎఎఫ్ ఎకాలజీ డైరెక్టర్ వైవి.పుల్లారెడ్డి మాట్లాడుతూ.. పాశ్చాత్య అలవాట్లు ప్రారంభమయ్యాక మనకు ముందు నుంచి ఉన్న సాంస్కృతి, సాంప్రదాయాలు కనుమరుగవుతున్నాయి. ఇందులో ప్రధానంగా ఆహారపు అలవాట్లలో అనేక మార్పులొచ్చే శాయన్నారు. పిజ్జా, బర్గర్ వంటివి సులభంగా ఇంటి వద్దకే చేరుతున్నాయన్నారు. దీంతో ముందు నుంచి వస్తున్న ఆహారపు అలవాట్లు మారిపోయాయి. అయితే ఇటీవలి కాలంలో పెద్దపెద్ద నగరాల్లో పాత పద్ధతుల్లోకి చిరుధాన్యాల వాడకం పెరుగుతూ వస్తోందన్నారు. కానీ గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం దీని వాడకం తగ్గిందన్నారు. ఇక్కడా వాడే విధంగా అవగాహన కల్పించాల్సి అవసరముందని వివరించారు. వ్యవసాయ శాస్త్ర వేత్త చంద్రమోహన్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యవసాయ

మిగతా 2లో...

మరోసారి వైసిపి వచ్చిందంటే.. రాష్ట్రం సర్వనాశనమే

- ప్రజలపై మోయలేని పన్నులు, చార్జీల భారం మోపారు
- మద్యపాన నిషేధం అని చెప్పి.. ప్రజల ప్రాణాలు తీస్తున్నారు
- ప్రజలు ఆలోచించుకోవాల్సిన సమయం వచ్చింది
- మాజీ మంత్రి పరిటాల సునీత సూచన

మాట్లాడుతున్న మాజీ మంత్రి పరిటాల సునీత

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

వచ్చే ఎన్నికల్లో వైసీపీ గెలిస్తే.. రాష్ట్రం సర్వనాశనం కలవడం ఖాయమని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. అనంతపురంలోని తన కా ్యంపు కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఐదేళ్లలో ప్రజలు ఎన్ని ఇబ్బందులు పడ్డారో వారికే స్పష్టంగా తెలుసుకున్నారు. పన్నులు, చార్జీల పేరుతో ప్రజల రక్తాన్ని పీల్చిన ప్రభుత్వం ఇది అని మండి పడ్డారు. పండుగలు వస్తే గత టిడిపి హయాంలో పేదలకు కానుకలను అందించే వారని, కానీ ఇప్పుడు పండుగలు వస్తే పస్తులుండాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సంక్రాంతి, క్రిస్మస్ కానుకలు, రంజాన్‌తోఫా ఏమయ్యాయని ఆమె ప్రశ్నించారు. మద్యపాన నిషేధం చేస్తామని

మిగతా 2లో...

02ATP21_02ATP21.qxd 21-01-2024 PM 11:04 Page 1

డిసి ఆంజనేయులు నివాసంలో శాంతమ్మ

శాంతమ్మను సన్మానిస్తున్న డిసి ఆంజనేయులు, కుటుంబసభ్యులు

హిందూపురం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త

ప్రముఖ పారిశ్రామికవేత్త, పట్టుచీరల వ్యాపారి డిసి ఆంజనేయులు నివాసానికి ఆదివారం హిందూపురం పార్లమెంట్ వైసిపి అభ్యర్థి శాంతమ్మ వెళ్లారు. డిసి ఆంజనేయులు ఆహ్వానం మేరకు ఆమె వారి నివాసానికి వచ్చారు. ఈ సందర్భంగా డిసి ఆంజనేయులు కుటుంబసభ్యులు శాంతమ్మను శాలువాతో సత్కరించి పట్టుచీరను అందచేశారు. ఈ కార్యక్రమంలో 35వవార్డు కౌన్సిలర్ మద్దన జయప్ప, శీన, మనోహర్, వాల్మీకి లోకేష్, తదితరులు పాల్గొన్నారు.

అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పెద్ద ఎత్తున వీధుల అలంకరణ

అగళి, జనవరి 21 ప్రభాతవార్త

శ్రీరాముని చిత్రపటాల జెండాలతో నిండిన దృశ్యం

అయోధ్య రాముని ప్రాణ ప్రతిష్టకు కొన్ని గంటలే మిగిలి ఉండటంతో అయోధ్య రామ భక్తులు అగళి వీధులన్నింటినీ రాముని చిత్రాలతో అలంకరించారు. ఇంటింటికీ చిత్రపటాలు , అక్షింతలు అందించారు. జెండాలను ఇళ్లపైన, వీధుల్లో కట్టి అలంకరించారు. రామాపురం ఆంజినేయస్వామి, అగళి ఆంజినేయస్వామి, అగళి బాలసీతారామాంజినేయస్వామి, మారుతి నగర్‌లో ఉన్న సీతారామాంజినేయులకు అభిషేకాలతోపాటు పూజలను ఘనంగా చేయనున్నట్లు పురోహితులు సుబ్రహ్మణ్యశాస్త్రి, సీతారామశాస్త్రి తెలిపారు.

ఉన్నత పాఠశాలలో సూపర్ 60 పరీక్షలు

పరీక్షలకు హాజరైన అధ్యాపకులు, టీచర్లు ఎంఈఓ

అగళి, జనవరి 21 ప్రభాతవార్త

అగళి ఉన్నత పాఠశాలలో ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు ఆధ్వర్యంలో విద్యార్థులకు సూపర్ 60 పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల పరిశీలనలో హెచ్ఎంలు వరదరాజులు, ఇన్విజిలేటర్ చిత్ర లింగప్ప, ఉపాధ్యాయులు స్వేత, రంగన్న, రంగరాజు తదితరులు పాల్గొన్నారు.

శ్రీసీతా రామాంజనేయస్వామి విగ్రహాలు కొనుగోలు

లేపాక్షి, జనవరి 21 ప్రభాతవార్త

కొనుగోలు చేసిన శ్రీసీతారామాంజనేయ విగ్రహాలు

మండలంలోని పుల మతి వీరాంజనేయ స్వామి ఆలయానికి భక్తుల సహకారంతో శ్రీసీతారామ లక్ష్మణ ఆంజనేయస్వామి ఉత్సవ విగ్రహాలను కొనుగోలు చేశారు. ఉత్సవ విగ్రహాల కొనుగోలుకు భక్తులు 2.50 లక్షల రూపాయలను అందచేశారు. ఇందులో తిమ్మయ్య అనే భక్తుడు 50 వేల రూపాయలు అందచేశారు. సోమవారం ఆయోధ్య రామాలయంలో సీతారాముల విగ్రహప్రతిష్ఠ నేపథ్యంలో పులమతిలో కూడా శ్రీసీతారామలక్ష్మణఆంజనేయస్వామి విగ్రహాలకు విశేషపూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు భక్తులు తెలిపారు.

ఉప్పరపల్లిలో సిసి రోడ్డు ఏర్పాటుకు భూమిపూజ

భూమిపూజ చేస్తున్న మండల కన్వీనర్

లేపాక్షి, జనవరి 21 ప్రభాతవార్త

మండలంలోని ఉప్పరపల్లిలో దాదాపు 6 లక్షల రూపాయల మండల పరిషత్ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు నిర్మాణానికి మండల కన్వీనర్ నారాయణస్వామి, జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు నీలావతి భూమిపూజ చేశారు. మండల పరిషత్ నిధులు ఎంపిపి వెంకటరత్నమ్మ 6 లక్షల రూపాయలను సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు విడుదల చేశారు. ఈ సందర్భంగా కన్వీనర్ నారాయణస్వామి మాట్లాడుతూ ఇప్పటికే పలు గ్రామాల్లో మండల పరిషత్ నిధులతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందిందన్నారు. త్వరలో జరగబోయే ఎన్నికల్లో ప్రజలు మరోమారు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తిప్పన్న, పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ఆదినాథస్వామి వార్షికోత్సవం

అగళి, జనవరి 21 ప్రభాతవార్త

ఆదినాథస్వామిని అలంకరించిన దృశ్యం

మండల కేంద్రమైన అగళి పురాతన జైన కులస్తుల ఆరాధ్య దైవం ఆదినాథస్వామి 31వ వార్షికోత్సవాన్ని జైన సోదరులు ఘనంగా జరుపుకున్నారు. సాస్వమి మూల విరాట్‌లను వివిధ రకాల పూలతో అలంకరించారు. వార్షికోత్సవ కార్యక్రమానికి కర్ణాటక, ఆంధ్రప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరయ్యారు. అల్ప సంఖ్యాకులైన జైనులు మారుమూల ప్రాంతంలో ఉన్న జైన దేవాలయానికి ఉన్నవారందరూ తరలి వచ్చి సమైక్యంగా ఈ వేడుకలను నిర్వహిస్తారు. మహా మంగళ హారతి, పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ గావించారు.

యోగివేమన జయంతి ఉత్సవాలు

హిందూపురం, జనవరి 21 ప్రభాతవార్త

పల్లకి మోస్తున్న వేణురెడ్డి, తదితరులు

మహాకవి యోగివేమన జయంతి ఉత్సవాల్లో భాగంగా ప్రభోదానంద సేవాసమితి రెడ్డి జెఎసి సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలోని తెలుగుతల్లి కూడలి నుండి సడ్లపల్లి వరకు యోగివేమన చిత్రపటాన్ని పల్లకిపై ఊరేగించారు. ఈ సందర్భంగా హిందూపురం వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త దీపిక, నాయకులు గుడ్డంపల్లి వేణురెడ్డి, మున్సిపల్‌వైస్‌చైర్మన్ బలరాంరెడ్డి, మధుమతి, తదితరులు పల్లకి మోశారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘం నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామతీర్థక్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ

బైకు ర్యాలీ దృశ్యం

అమరాపురం,జనవరి 21,ప్రభాతవార్త

మండల కేంద్రంలో శ్రీ తీర్థ ట్రస్టు ఆధ్యర్యంలో భారి బైక్ ర్వాలీ నిర్వహించారు. అయోధ్య నందు శ్రీరాముని విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం జరుగుతున్న దృష్ట్య అమరాపురం నందు శ్రీప్రసన్న లక్ష్మి వెంకటేశ్వర దేవాలయం నందు ఉన్న శ్రీరామ మందిరం నందు ఆకండ రామ భజన కార్యక్రమం మరియు హోమాది కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో భక్తులు నిర్వహించారు.అదేవిధంగా హిందూ సోదరులు శ్రీరామ జండాలు భైకులకు కట్టుకోని భారి బైక్ ర్వాలీ నిర్వహించారు.అదేవిధంగా సోమవారం స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన అయోధ్యలో జరుగుతున్నందున అమరాపురంలో శ్రీసరస్వతి విద్యా మందిరం నందు శ్రీరామ కళ్యాణోత్సవంతో పాటు భక్త పరవసమైనటువంటి భజన కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు శ్రీరామతీర్థ క్షేత్ర ట్రస్టు సభ్యులు తెలిపారు.

జిల్లా పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షులు శివకుమార్ యాదవ్

అమరాపురం,జనవరి 21,ప్రభాతవార్త

సన్మానం చేస్తున్న దృశ్యం

సత్యసాయి జిల్లా తెలుగు యువత ఉపాధ్యక్షుడిగా అమరాపురంకు చెందిన కెఎన్ఎం. శివకుమార్ యాదవ్‌ను పార్టి అధిస్టాన వర్గం నియమించింది.ఈ సందర్భంగా శివకుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టి తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ భలోపేతానికి కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. అదేవింగా జిల్లా పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడిగా నియామకానికి సహకరించిన సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు బికే పార్థసారధికి,రాష్ట్ర తెలుగుదేశం పార్టి ఉపాధ్యక్షులు మడకశిర టిడిపి ఇంచార్జ్ గుండుమల తిప్పేస్వామికి మరియు తెలుగుదేశం పార్టీ నాయకులకు ఆయన ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ వచ్చే ఎన్నికల్లో ఘన విజయం సాధించడానికి తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా తెలిపారు.పార్టీ చేపట్టే ప్రతి కార్యక్రమాలను విజయవంతం చేయడానికి యువను ప్రోత్సహిస్తామని తెలిపారు.

ఉమార్ ఖాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం

గోరంట్ల,జనవరి 21,ప్రభాతవార్త

ఉమార్‌ఖాన్ (ఫైల్ పోటో)

పట్టణంలో సమాజసేవకుడు మైనార్టీ యువనాయకుడు ఉమర్‌ఖాన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.గోరంట్ల పట్టణంలో ఉమర్‌ఖాన్ సామాజిక సేవ సంస్థ ఆధ్వర్యంలో మైనార్టీ సాధి మహాల్‌లో శుక్రవారం సప్తగిరి హాస్పిటల్ బెంగుళూరి వారి సహాయ సహకారాలతో ఉదయం 10 గంటల నుండి మధ్యహ్నం 2 గంటల వరకు ఉచిత గుండే జబ్బులు,న్యూరో సర్జరీ,కిడ్నీ స్టోన్ మరియు క్యాన్‌సర్,గుండె సంబందిత సమస్యలు లక్షణాలు మెట్లు ఎక్కుటప్పుడు,నడిచేటప్పుడు,ఆటలు ఆడేటప్పుడు, ఆయాసం రావడం ఎక్కువగా చమట పట్టడం స్వాస తీసుకోవడంలో సమస్య ఉన్నవారు పుట్టినప్పటి నుండి గుండే సమస్య,గుండె పేరుగుదల లేని పిల్లలు మూత్రపిండ సంబందిత సమస్యల లక్షణాలు మూత్రి విసర్జణ చేయడంలో ఇబ్బంది కిడ్నిలో స్పటికలు(రాళ్లు) ముత్రవిసర్జన సమయంలో మంట రక్త స్రావం,పెర్నియా,వెన్ను నోప్పి,మోడ నోప్పి,మెదడులో గడ్డ(బ్రెయిన్ ట్యూమర్), ఇతర ఇతర సమస్యలు వివిధ వైద్య సదుపాయాలతో అన్ని వర్గాల ప్రజలకు అద్భుతమై చికిత్సను అందిస్తున్నట్లు,ప్రజలందరూ అరోగ్య నిపుణులతో పరిష్కరించుకోవాలని మైనార్టి యువ నాయకుడు ఉమర్‌ఖాన్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.అదేవిదంగా ఆరోగ్యశ్రీ వర్తిస్తుందని తెలిపారు.మండల ప్రజలు శిబిరానికి వచ్చేటప్పుడు ఆరోగ్యశ్రీ కార్డు మరియు వెళ్లెందుకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామని ఆయన తెలిపారు.

బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమం ప్రత్యక్షంగా చూసి తరించండి

- గోనుగుంట్ల సూర్యనారాయణ భారీ స్క్రీన్ల ఏర్పాటు

మాట్లాడుతున్న బిజెపి నాయకులు

ధర్మవరం టౌన్, జనవరి 21 ప్రభాతవార్త

దేశంలో ప్రతిష్టాత్మకంగా అయోధ్యలో నిర్వహిస్తున్న బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమ విజయానికి రామ భక్తులతో పాటు పలువురు ఎవరికివారు తమవంతు కృషి చేస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా ధర్మవరం మాజీ ఎంఎల్ఎ గోనుగుంట్ల సూర్యనారాయణ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని జనం ప్రత్యక్షంగా చూసేందుకు చర్యలు తీసుకున్నారు. పట్టణంలోని పలు దేవాలయాలతో పాటు పలు కూడళ్లలో భారీ స్క్రీన్లను, ఎల్ఇడి టివిలను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన అనుచరులు మాట్లాడుతూ బాలరాముని ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాన్ని స్క్రీన్లలో తిలకించి రాముని కృపకు పాత్రులు కావాలని గోనుగుంట్ల కోరినట్లు తెలిపారు.

ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన ఎస్‌పి

భద్రతా ఏర్పాట్లను పరిశీలిస్తున్న జిల్లా ఎస్‌పి మాధవ రెడ్డి తదితర పోలీసు అధికారులు

పుట్టపర్తి, జనవరి 21, ప్రభాతవార్త

ఈ నెల 23వ తేదిన ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఉరవకొండకు పర్యటించనున్న నేపథ్యంలో శ్రీ సత్యసాయి విమానాశ్రయం నందు భద్రతా ఏర్పాట్లను ఆదివారం శ్రీసత్యసాయి జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, ఎఎస్ఎల్ అధికారులతో కలసి పరిశీలించారు. ముఖ్యమంత్రి 23వ తేదినగన్నవరం విమానాశ్రయం నుండి నేరుగా సత్యసాయి విమానాశ్రయంకు ప్రత్యేక విమానంలో ఉదయం 09:45 గంటలకు చేరుకొని 10:00 గంటలకు ఉరవకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణంకు చేరుకుంటారని, అక్కడ జరిగే బహిరంగ సభలో పాల్గొని తిరిగి మధ్యాహ్నం 02:30 గంటలకు ఉరవకొండ నుండి బయలుదేరి సత్యసాయి ఏయిర్‌పోర్టుకు చేరుకుంటారన్నారు. ఇక్కడి నుండి గన్నవరంకు అదే విమానంలో ముఖ్యమంత్రి బయలుదేరి వెళ్ళనున్నట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకొని భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్‌పి ఎస్.వి.మాధవ రెడ్డి, అదనపు ఎస్‌పి ఎన్.విష్ణు, ఎఎస్ఎల్ అధికారులు, డిఎస్‌పి వాసుదేవన్, ఎఆర్‌డిఎస్‌పి జడ్ విజయ్‌కుమార్, ఎస్‌బి సిఐ రవీంద్రారెడ్డి, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

చిరు కాదు సిరి ధాన్యాలు

మొదటి పేజీ తరువాయి...

పరిశోధనా కేంద్రాల ద్వారా అనేక కొత్తరకాలైన చిరుధాన్యాలను తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఒక్క కొర్రలోనే ఆరు రకాలైన విత్తనాలు అందుబాటులోనున్నాయన్నారు. అనంతపురం జిల్లాలోనూ సజ్జ మేలు రకం తయారు చేయడం జరిగిందని పేర్కొన్నారు. తక్కువ పెట్టుబడితో ఎక్కువ ఆదాయం వచ్చే విధంగా క ఒత్త రకాలైన చిరుధాన్యాలు అందుబాటులోనున్నాయన్నారు. తక్కువ సమయంలో తక్కువ వర్షపాతంతో ఈ పంటలు రైతుకు మంచి లాభాలను అందిస్తాయన్నారు. ప్రముఖ జర్నలిస్టు కూర్మనాథ్ మాట్లాడుతూ.. చిరుధాన్యాల రాజధాని అనంతపురం జిల్లా అని పేర్కొన్నారు.

మన ఆహారపు అలవాట్లలో వచ్చిన మార్పుల కారణంగానే అనేక రకాలైన ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. అయితే ఇటీవలి కాలంలో బెంగుళూరు, హైదరాబాద్ నగరాల్లో చిరుధాన్యాల వాడకం బాగా పెరిగిందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో మాత్రం ఇప్పటికీ తెల్లబియ్యం వాడకమే అధికంగా ఉంటోందన్నారు. ఇక్కడ కూడా మార్పు రావాల్సిన అవసరముందన్నారు. పిజిఎస్ చంద్రకళ మాట్లాడుతూ.. సేంద్రీయ పద్ధతుల్లో పంటలు సాగు చేసుకునే రైతులకు సరైన అవగాహనతోపాటు, రిజిస్ట్రేషన్ ప్రక్రియమ క్రమ పద్ధతిలో చేయించుకోగలిగితే.. ఆ పంటకు బయట మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంటుందని చెప్పారు. అందుకు అవసరమైన సహకారంతో తోడ్పాటు తమ సంస్థ ద్వారా అందిస్తున్నట్లు తెలిపారు.

హాజరైన ప్రతినిధులు, మహిళలు

ఈ కార్యక్రమంలో టింక్టు ప్రతినిధి సన్నప్పయ్య, రెడ్స్ సంస్త ప్రతినిధి భానుజ, జన జాగృతి సంస్థ ప్రతినిధి బలరాం, కుడ్యము ప్రతినిధి విజయభాస్కర్, కార్డు ప్రతినిధి నిర్మలారెడ్డి, ఎఎఫ్ ఎకాలజీ ప్రతినిధి మురళీకృష్ణ, మీడియా కోఆర్డినేటర్ రమేష్, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి వైసిపి వచ్చిందంటే.. రాష్ట్రం సర్వనాశనమే

మొదటిపేజీ తరువాయి...

ఊదరగొట్టిన జగన్ అధికారంలోకి వచ్చాక మద్యం అమ్మకాలను మరింత విస్తృతం చేయడమే కాకుండా నాసిరకం మద్యంతో మందుబాబుల ప్రాణాలు తీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడిపి పాలనలో ఒక్కసారి కూడా విద్యుత్ చార్జీలు పెంచలేదని, కానీ ఈ ఐదేళ్లలో ఆర్టిఇసి చార్జీలు పెంచారు. క రెంట్ చార్జీలు ఇష్టానుసారం పెంచారన్నారు. చివరకు చెత్తపై కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రిగా జగన్ చరిత్రలో నిలిచారన్నారు. నాలుగేళ్లపాటు సంవృద్ధిగా వర్షాలు కురిసినా, వ్యవసాయానికి నీరు అందించలేని అసమర్థపాలన ఇది అని వ్యాఖ్యానించారు. నేటికీ ఉపాధి కోసం బయట ఊళ్లకు వెళ్లి బతకాల్సి వస్తోందన్నారు. వైసీపీ పాలనలో ఇలా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడుతుంటే.. ఎమ్మెల్యేలు మాత్రం భూ క బ్జాలు, దందాలు చేస్తూ కో ట్లు గడిస్తున్నారని విమర్శించారు. రాజకీయాల్లో నమ్మిన వారికే మోసం చేస్తూ జగన్ చివరకు చెల్లికి కూడా అన్యాయం చేశారన్నారు. విలువలు లేని వ్యక్తులు రాజకీయాలకు అనర్హులన్నారు. నీతి, నిజాయితీతో రాజకీయాలు చేసే వ్యక్తులు కావాలని, అది చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. వైసీపీ అవలంభిస్తున్న విధానాలు గమనించి, ప్రజలను రక్షించాలన్న ఉద్దేశ్యంతోనే చంద్రబాబు పోరాడుతున్నారని సునీత అన్నారు. చంద్రబాబు వస్తేనే అభివృద్ధి, సంక్షేమ సాధ్యమని అభిప్రాయ పడ్డారు. ఈ సమావేశంలో రాష్ట్ర కురుబ సాధికార సమితి కన్వీనర్ గంగులకుంట రమణ, రాప్తాడు మండల తెదేపా కన్వీనర్ పంపు కొండప్ప, బోయ జయరాములు, రాప్తాడు మండల ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శ్రీనివాసులు, రాప్తాడు సర్పంచు తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

పూర్వపు విద్యార్థులు, మిత్రుడి కుటుంబానికి ఆర్థిక చేయూత

చెన్నేకొత్తపల్లి, జనవరి 21 ప్రభాతవార్త

ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

మండల పరిధిలోని మేడాపురం గ్రామంలో గత 20 రోజుల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్‌కు గురై తలారి రమేష్ మృతి చెందిన విషయం విధితమే ఈ విషయం తెలుసుకుని స్పందించిన అలనాటి పూర్వపు విద్యార్థులు, తన మిత్రుని కుటుంబాన్ని ఎలాగైనా ఆదుకోవాలని మంచి, సదుద్దేశంతో ఆదివారం మేడాపురంలోని మిత్రుడి ఇంటికి వెళ్లి సేకరించి నగదును భార్య రామాంజి నమ్మకు అందచేసి మా కుటుంబానికి ఆసరాగా నిలిచారు. ఈ సందర్భంగా, వారు మాట్లాడుతూ.. ఇంటికి పెద్ద దిక్కు అయిన రమేష్, మృతి చెందడంతో ఆ కుటుంబము దిక్కులేని దయింది కుటుంబ జీవనం బ్రతుకు భారమైంది. దీంతో కుటుంబ సభ్యులు తీవ్ర మనోవేదనకు గురయ్యారు. మృతుడికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవని కూలీ పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడని అన్నారు. అయితే 1994-95 పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వపు విద్యార్థులు ముందుకు వచ్చి విరాళాలను సేకరించి మేడాపురంలోని రమేష్ ఇంటికి వెళ్లి భార్య రామాంజినమ్మను పరామర్శించారు. అనంతరం వారు సేకరించిన 60వేల రూపాయలు నగదును మిత్రుడి భార్యకు అందజేశారు. తోటి మిత్రులు స్పందించి తమకు తోచిన మేరకు ఆర్థిక చేయూతను అందించిన వారికి పేరుపేరునా ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

వినతిపత్రం ఇవ్వడానికి వెళ్తే కేసులు పెట్టడం అన్యాయం

ఉరవకొండ, జనవరి 21 ప్రభాతవార్త

విలేఖరులతో మాట్లాడుతున్న సీపీఎం నాయకులు ఎన్.మధుసూదన్, ఎ.రంగారెడ్డి

జిల్లా ఇంచార్జ్ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఉరవకొండకు వస్తున్నారని తెలిసిన సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీలు శనివారం ఆయనకు వినతిపత్రం ఇవ్వడానికి ప్రయత్నిస్తే అడ్డుకొని బలవంతంగా ఈడ్చిపారేయడమే కాకుండా 12 మందిపై పోలీసులు కేసులు పెట్టడం అన్యాయమని సీపీఎం మండల కార్యదర్శి ఎన్.మధుసూదన్, జిల్లా కమిటీ సభ్యుడు ఎ.రంగారెడ్డి వాపోయారు. ఆదివారం వారు స్థానిక సీఐటీయూ కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 40 రోజులుగా న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి అంగన్‌వాడీలు శాంతియుతంగా సమ్మె చేస్తుండగా పట్టించుకోని ప్రభుత్వం నిరంకుశ పోకడలు అవలంభిస్తోందన్నారు. అంగన్‌వాడీలకు బలవంతంగా ఈడ్చి పాడేయడమే కాకుండా ప్రతిగా కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమన్నారు. అంగన్‌వాడీలపై పెట్టిన అక్రమ కేసులను వెంటనే ఎత్తివేయాలని లేకుండా పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

అయోధ్య రాముని అక్షింతలు ప్రతి ఇంటికి పంపిణీ

శెట్టూరు, జనవరి 21 ప్రభాతవార్త

అక్షింతలు పంపిణీ చేస్తున్న దృశ్యం

శెట్టూరు మండలం, అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను రామభక్తులు ప్రతి ఇంటికి వెళ్లి కర పత్రాలను, రాముని అక్షింతలను ఇంటి యజమానికి అందజేసి అయోధ్య రామ మందిరానికి ప్రారంభోత్సవానికి ఆహ్వాన పత్రికను అందజేసి ఆ రాముని కృపకి పాత్రులు కావాల్సిందిగా కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి బిటి వన్నూరుస్వామి, పి.తిప్పేస్వామి, తెప్ప మయ్య, నాగభూషణ, మర్రిస్వామి, పాల్గొన్నారు.

ఇంట్లో చోరీ రూ.3.50లక్షలు అపహరణ

బొమ్మనహాళ్, జనవరి 21 ప్రభాతవార్త

బీరువా తాళాలు పగులగొడ్డిన దుండగులు..

మండల కేంద్రానికి చెందిన టిడిపి సీనయర్ నాయకుడు కొత్తపల్లి రామదాసు ఇంట్లో చోరీ జరిగింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు కొత్తపల్లి రామదాసు నాలుగు రోజుల క్రితం బెంగళూరుకు వెళ్లడంతో గుర్తు తెలియని దుండగులు ఇంటి తలుపులు పగులగొట్టి బీరువాలో ఉన్న రూ.3.50లక్షలు దొంగలించినట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించి విచారిస్తున్నారు.

నేడు సీతారాముల కళ్యాణ ఉత్సవాలు

బెలుగుప్ప, జనవరి 21 ప్రభాతవార్త

సీతారాముల మూల విరాట్

బెలుగుప్ప మండల కేంద్రంలో శ్రీ ఆంజినేయస్వామి దేవాలయంలో సోమవారం సీతారాముల కళ్యాణం నిర్వహిస్తామని నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయోధ్య మందిరంలో రామునికి ప్రాణ ప్రతిష్టను ఏర్పాటు చేయడం వల్ల ఈ దేవాలయంలో సీతారాముల కళ్యాణం మూల విరాట్‌కు ప్రత్యేక అభిషేకాలు నిర్వహిస్తామని నిర్వహకులు తెలిపారు. ఉదయం ఆరు గంటల నుంచి 7 గంటల వరకు పూజలు నిర్వహిస్తామని 11 గంటలకు సీతారాముల కళ్యాణం నిర్వహిస్తామని, సాయంత్రం ట్రాక్టర్ మీద ఊరేగింపు కార్యక్రమం నిర్వహిస్తామని ఆలయ ధర్మకర్తలు పేర్కొన్నారు. గ్రామ ప్రజలందరూ పాల్గొనాలని తెలిపారు.

12వ పిఆర్‌సిని సత్వరమే అమలు చేయాలి - ఏపిటిఎఫ్ నేతలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 21 ప్రభాతవార్త

ఏపిటిఎఫ్ అనంతపురం జిల్లా సబ్ కమిటీ సంయుక్త సమావేశం రాప్తాడు ఉన్నత పాఠశాలలో ఆదివారం జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యదర్శి బి.నరసింహులు విచ్చేసి ప్రసంగిస్తూ 12వ పిఆర్‌సి జులై 2023 నుంచి అమలు చేయాల్సి ఉందన్నారు. జులై 2023న పిఆర్‌సి కమిటీ నియమించినప్పటికీ ప్రక్రియ ఏ మ ఆతం ముందు కొనసాగకుండా స్తంభించి పోవడం జరిగిందని, ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్లకు జులై 2023 నుంచి 12వ పిఆర్‌సి అమలు చేయాలని, అదే విధంగా పదకొండవ పిఆర్‌సిలో బకాయి పడ్డ అన్ని ఆర్థిక సౌలభ్యాలను సత్వరమే చెల్లించాలని ప్రభుత్వం ఏర్పడి ఐదు సంవత్సరాలు పూర్తి కావస్తున్నా ఉపాధ్యాయ సమస్యల పట్ల ఏ మాత్రం స్పందించకుండా ఉండడం తగదని ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రావాల్సిన అన్ని బకాయిలను సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఈ నెల 31న జిల్లా కలెక్టరేట్ ఎదురుగా ఏపిటిఎఫ్ ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్య దర్శులు రాయల్ వెంకటేష్, సిరాజుద్దీన్ ప్రసంగిస్తూ ఏపిటిఎఫ్ సంఘం ఉపాధ్యాయుల అభ్యున్నతికి హక్కుల కోసం రాజీలేని పోరాటాన్ని చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవ సలహాదారు బి.వెంకటేశులు, అసోషియేషన్ ప్రధాన కార్యదర్శి బి.హనుమప్ప, జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, సుభద్ర మోహన్‌రెడ్డి, బొమ్మయ్య, సతీష్‌కుమార్, కార్యదర్శులు డేనియల్, రామాం జినేయులు, రాందాస్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిలర్లు చెన్నకేశవ, ఈరప్ప, రామ్మోహన్, అంజలీదేవి, శ్యామ్, రవి ప్రత్యేక ఆహ్వానితులు నరేష్, కె.రవి, వన్నప్ప, కదిరప్ప, ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఏపిటిఎఫ్ నేతలు

వివిధ రాష్ట్రాల జిల్లాల నుంచి అభ్యర్థులను రప్పించి అనంతపురం జిల్లా బడుగు బలహీన వర్గాల వారిని అవమానపరించడం ఖండిస్తున్నాం

- రిజర్వేషన్ ఎంప్లాయీస్‌ఫెడరేషన్ డాక్టర్ హెచ్.రామచంద్ర ఆర్ఈఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు

అనంతపురం న్యూటౌన్, జనవరి 21 ప్రభాతవార్త

ఉద్యమాల పురిటిగడ్డ అనంతపురం జిల్లాలో మేధావులకు నాయకులకు కొదవ లేనటువంటి అనంతపూర్ జిల్లాలో రాజకీయ పార్టీలు ఇతర జిల్లాల నుంచి అడ్డంగా దిగుమతి చేసుకొని అనంతపూర్ జిల్లా వాసులు మనోభావాలను దెబ్బతీయడం దారుణం సహించరానిది అనంతపూర్ జిల్లాలో నిరంతరము బడులు బలమీన వర్గాల కోసం హక్కుల కోసం పోరాడుతూ మరోవైపు ఉద్యోగం చేసుకుంటూ ఉద్యోగం సైతం త్యాగం చేసి మనువాద పాలకులకు బలహీన ఎండి నాగభూషణం కమ్మూరు నాగరాజు బుట్ట శ్రీధర్ లాంటి ఉద్యమకారులను తీసుకొని బడుగు బలహీన వర్గాలు కోల్పోయిన ఆత్మగౌరవాణి ఆత్మ విశ్వాసాలను హక్కులను ప్రయోజనాలను కోసం ప్రత్యేకంగా నిలబడిన మేధావులు అయినటువంటి పార్టీలకు అనంతపూర్ జిల్లాలో వచ్చే ఎన్నికల్లో బడుగు బలహీన వర్గాలు ఆ పార్టీలకు సపోర్ట్ చేసి తన ఆత్మ గౌరవం నిలుపుకోవాలని ఏదైతే అంబేద్కర్ ఆశించారు. ఈ సమాజ నిర్మాణంలో పాలుపంచుకోవడానికి తగినంత ఇవ్వాలని రిజర్వేషన్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాజకీయ పార్టీలకు డిమాండ్ చేస్తుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రామచంద్ర, గౌరవాధ్యక్షులు వలిగొండ రామకృష్ణ, జిల్లా అధ్యక్షులు పుట్టూరు సుధాకర్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఎ.గోవిందు, జిల్లా గౌరవా ధ్యక్షులు కోటిమల్లేష్, బిసి, ఓబిసి సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుట్టా శ్రీధర్, ఎమ్మార్పిఎస్ మాదిగ దండోరా రాయలసీమ అధ్యక్షుడు హెచ్. ఆక్కులప్ప మాదిగ, గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేగవత్ మధునాయక్ తదితరు లు పాల్గొన్నారు.

డాక్టర్ హెచ్.రామచంద్ర

ఎంఈఓ-I సమస్యలు పరిష్కరించాలి

అనంతపురం న్యూటౌన్, జనవరి 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో పని చేస్తున్న మండల విద్యాశాఖ అధికారి-1ల సమ స్యలను పరిష్కరించాలని ఎంఈఓ-1 సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురం డీఈఓకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెంబర్ 89 ప్రకారం బదలాయించిన ఎంఈఓ-1 జాబ్‌చార్ట్ మేరకు మాత్రమే ఆయా అంశాలపైన విధులు కేటాయించి, వాటిపై పురోగతిని పర్యవేక్షించాలని కోరారు. 2023-24 సంవత్సరాలకు సంబంధించిన బ్లాక్ రీ సోర్స్ గ్రాంట్ వెంటనే విడుదలకు తగు పరిష్కారం చూపాలని కోరారు. ఇటీవల జిల్లా కేంద్రం నుంచి మండల కేంద్రాలకు ట్యాబులను తరలి చిన వ్యయంను మండల విద్యాశాఖ అధికారులకు విడుదల చేయాలని కోరారు. ఇటీవల మండల కేంద్రాలలో మిగిలి వున్న జెవికె కిట్లను జిల్లా స్టాక్ పాయింట్లకు తరలించిన వ్యయంను కూడా విడుదల చేయాలని కోరారు. యు-డైస్ ప్లస్ పనులను చేసిన మండల విద్యాశాఖ అధికారి కార్యాలయ సిబ్బందికి రావాల్సిన రెమ్యూనరేషన్‌ను విడుదల చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

డిఈఓకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

రాబోయే ఎలక్షన్స్‌లలో అన్ని రాజకీయ పార్టీలు ముస్లిం మైనార్టీలకు 20 ఎమ్మెల్యే, 4 ఎంపి సీట్లను కేటాయించాలి - షేక్ గైబువల్లి

అనంతపురం న్యూటౌన్, జనవరి 21 ప్రభాతవార్త

.త్వరలో నిర్వహించే ఎమ్మెల్యే, ఎంపి ఎన్నికల్లో రాష్ట్రంలోని అన్ని జాతీ య, ప్రాంతీయ పార్టీలు ముస్లిం మైనార్టీ వర్గానికి రాష్ట్రంలో 20 ఎమ్మెల్యే, 4 ఎంపి స్థానాలు కేటాయించాలని యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోషి యేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, హిందీ సేవాసదన్ వ్యవ స్థా పక ప్రధాన కార్యదర్శి షేక్ గైబువల్లి డిమాండ్ చేశారు. ఈసందర్భంగా షేక్ గైబువల్లి మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలు కేవలం ఓటు బ్యాంకు కోసం మాత్ర మే వాడుకోకుండా నాయకులను తయారు చేసే బాధ్య త కూడా రాజకీయ పార్టీలకుందని తెలిపారు. రాష్ట్రంలో జనాభ ప్రాతిపదిక మీద సీట్లు కేటాయిచంఇన ముస్లిం మైనార్టీలకు 20 ఎమ్మెల్యే, 4 ఎంపి స్థానాలు కేటాయించవచ్చునని తెలిపారు. ఈ ఎన్నికల్లో అయిన ముస్లింలకు సీట్లు కేటాయించి ముస్లింల మీద నిజమైన ప్రేముందని పార్టీల అధ్యక్షులు నిరూపిం చుకోవాలన్నారు.

షేక్ గైబువల్లి

పంట నష్ట పరిహారం వెంటనే విడుదల చేయాలి

- సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ డి.చిన్నప్ప యాదవ్

శింగనమల, జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్రప్రభుత్వం వెంటనే పంట నష్ట పరిహారం విడుదల చేయాలని సిపిఐ జిల్లా కౌన్సిల్ మెంబర్ డి.చిన్నప్ప యాదవ్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల పరిధిలోని సలకం చెరువు గ్రామంలో సిపిఐ గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్ర మం లోనూ తన గ్రామ కమిటీని ఎంపిక చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని, ప్రకృతి కోసం పాలకుల నిర్లక్ష్యం వల్ల రైతులు ప్రతి సంవత్సరం నష్టపోతున్నారు. కావున కరువు మండలాలను ఆదుకునేందుకు రాష్ట్రప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టా లన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నేతలు ఓబులపతి, భయ న్న, కోనప్ప, గంగా ధర్, శివ, కుళ్లాయప్ప, నల్లప్ప, సూర్యనారాయణ, శివమ్మ, నారాయ ణమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నూతనంగా ఎంపికైన గ్రామ కమిటీ సభ్యులు

నేడు నూతన సమన్వయ కర్త పరిచయ కార్యక్రమం

శింగనమల, జనవరి 21 ప్రభాతవార్త

నియోజకవర్గానికి ఇటీవల కొత్తగా నియమితులైన సమన్వయ కర్త ఎం. వీరాంజినేయులుని పరిచయ కార్యక్రమం నేడు నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ప్రభు త్వ విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన పత్రికాప్రకటన విడుదల చేస్తూ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, అనంతపురం పార్లమెంట్ నియోజకవర్గ సమన్వయ కర్త శంకర్‌నారాయణ, ఈ పరిచయ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా విచ్చేస్తారని, కావున నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైకాపా నాయకులు, కార్య కర్తలు జిల్లా కేంద్రం లోని కెటిఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఉదయం 10 గంటలకు హాజరు కావాలన్నారు.

ఆలూరు సాంబశివారెడ్డి

వైసిపి నుంచి టిడిపిలోకి పలు కుటుంబాలు చేరిక

తోపుదుర్తి కుటుంబ ఆగడాలు చూడలేక వైసిపిలోని కీలక నాయకులు టిడిపిలోకి వలసలు - ఇటుకలపల్లిలోని వైసిపి నాయకులకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పరిటాల సునీత

అనంతపురం రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:

రాప్తాడు నియోజకవర్గంలో తోపుదుర్తి కుటుంబ ఆగడాలు చూడలేక నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసిపి కీలక నాయకులు టిడిపిలోకి క్యూ కట్టీ చేరడం జరుగుతుందని మాజీ మంత్రి పరిటాల సునీత పేర్కొన్నారు. అనంత రూరల్ మండలం ఇటుకలపల్లి గ్రామానికి చెందిన వైసిపి కీలక నాయకులు ఆదివారం టిడిపిలోకి చేరారు. మాజీ మంత్రి పరిటాల సునీత క్యాంపు కార్యాలయంలో వైసిపి నుంచి టిడిపి లోకి చేరిన నాయకు లకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారు సాకే పోతలయ్య, సాకే పవన్‌కుమార్, పెద్దన్న, పవన్, నాగేంద్ర, అంజి,సుంకన్న కుటుంబాలు చేరాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి నియోజకవర్గంలో ఎమ్మెల్యే, తోపుదుర్తి కుటుంబ సభ్యులతో విధానాలతో విసిగిపోయిన ఎంతో మంది నాయకులు,వారి కుటుంబాలతో సహ టిడిఎ లోకి వచ్చి చేరడడం జరుగుతుం దన్నారు.త్వరలో జరగబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో వైసిపి ఖాళీ కావడం ఖచ్చితంగా జరుగుతుందని అదే విధంగా రాష్ట్రంలో టిడిపి అధికారంలోకి రావడం జరుగుతుందన్నారు.కావున పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి మండలంలో పార్టీని మరింత బలోపేతం చేయా లని వైసిపి నుంచి చేరినవారికి తెలియజేశారు.

వైసిపి నుంచి టిడిపిలోకి చేరిన వారితో మాజీ మంత్రి పరిటాల సునీత

అన్నదాతల ఉసూరు తీస్తున్న వైసీపీ ప్రభుత్వం

- సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

నాలుగున్నర సంవత్సరాలుగా అనంతరైతులు కరువుకోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్నారని వారి ఆత్మహత్యలకు వైసీపీ ప్రభుత్వమే బాధ్యత వహించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ పేర్కొన్నారు. సిపిఐ మధ్య తరగతి శాఖ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల మమేకంతో ఆదివారం అనంత కరువు సాగు త్రాగునీటి పరిస్థితులపై నగరంలోని ప్రెస్ క్లబ్‌లో సదస్సు నిర్వహించారు. మధ్య తరగతి శాఖ కన్వీనర్ చెన్నకేశవులు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్ సహా సాగు త్రాగునీటి విశ్లేషకుడు ఎస్ఎం బాషా, విశ్రాంత అధ్యాపకుడు చంద్రశేఖర్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, ఏఐటియుసి జిల్లా ప్రధాన క ఆర్యదర్శి రాజారెడ్డి, ఎస్టీయు జిల్లా కార్యదర్శి రమణారెడ్డి, మధ్య తరగతి శాఖ కో కన్వీనర్ శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ తోపాటు పలువురు వక్తలు మాట్లాడుతూ.. జిల్లాలో సాగు, తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వర్షపు నీటిని సైతం నిల్వ చేయడానికి ప్రాజెక్టులు నిర్మించాలని జాఫర్ డిమాండ్ చేశారు. జిల్లాలో రైతాంగం అభివృద్ధి చెందాలంటే ప్రతి ఎకరా భూమికి సాగునీరు పారించే విధంగా ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన నాటి నుంచి ప్రతి ఏటా కరువు విలయతాండవం చేస్తోందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో కరువు మండలాలు ప్రకటించిందేగాని సహాయక చర్యలు చేపట్టకుండా కాలయాపన చేస్తోందని దుయ్యబట్టారు. జిల్లాలోని పెద్ద వడుగూరు మండలంలో పత్తి రైతులు కోట్ల రూపాయలు నష్టపోయారని వైసీపీ ప్రారంభించిన రైతు భరోసా కేంద్రాలు ఎందుకూ పనికి రాకుండా పోయాయని ఘాటుగా వ్యాఖ్యానించారు.

మాట్లాడుతున్న సిపిఐ జిల్లా కార్యదర్శి జాఫర్

నేడు క్లస్టర్ యూనిట్ ఇన్‌చార్జ్‌ల సమావేశం

- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

అనంతపురం అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

అనంతపురం నియోకవర్గ క్లస్టర్ యూనియన్ ఇన్‌చార్జ్‌ల సమావేశం సోమవారం నిర్వహిస్తున్నట్లు మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్‌చౌదరి ఒకప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటలకు ఒకటవ క్లస్టర్ నుంచి ఆరవ క్లస్టర్ వరకు సమావేశం, ఏడవ క్లస్టర్ నుంచి 12వ క్లస్టర్ వరకు 10 గంటల నుంచి సమావేశం జరుగుతుందని పేర్కొన్నారు. క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జ్‌లు ఈ సమావేశంలో పాల్గొనాలని ఆయన తెలిపారు.

వైకుంఠం ప్రభాకర్‌చౌదరి

ఆకట్టుకున్న కిడ్స్‌కేవ్ స్కూల్ చిన్నారుల వేషధారణ

శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామి వేషధారణ చిన్నారులతో ప్రతాప్‌రెడ్డి

ఆకట్టుకుంటున్న చిన్నారులు

తాడిపత్రిఅర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

అయోధ్యలో శ్రీబాలరాముని విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని తాడిపత్రి పట్టణంలో జైశ్రీరామ్ భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం గాంధీకట్ట వద్ద రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్య క్రమాల్లో భాగంగా పట్టణంలోని కిడ్స్ కేవ్ ఇంటరేషనల్ ప్రీ అండ్ ప్లే స్కూల్ విద్యార్థుల వేషధారణ హాజరైన వారిని ఆకట్టుకుంది. ఇందులో భాగంగా చిన్నారులు హిందూధర్మం ఉట్టిపడేలా శ్రీరాముడు, సీత, లక్ష్మణుడు, హనుమంతుని వేషధారణలో హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నారు. అదేవిధంగా డ్యాన్స్‌మాస్టర్ షెక్షావలి నేతృత్వంలో ఏర్పాటు చేసిన చిన్నారుల నృత్యం అందరికి మార్గదర్శకంగా నిలిచింది. ఈ సందర్భంగా కిడ్స్ కేవ్ ప్రీ అండ్ ప్లేస్కూల్ కరస్పాండెంట్ సోముల అనితరెడ్డి డ్యాన్స్‌మాస్టర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ ప్రతాప్‌రెడ్డి, బిజెపి పట్టణాధ్యక్షులు ఆంజనేయులు, పోతుల గంగాధర్, బిజెపి నాయకులు, విహెచ్‌పి నాయకులు, పెద్దఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

హఖీఖా కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే కేతిరెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

పట్టణంలోని ఎస్‌వి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన అడ్వకేట్ షాహుల్ వారి హఖీఖా కార్యక్ర మానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ముఖ్యఅతిథిగా హాజర య్యారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో సత్కరిం చారు.

ఎమ్మెల్యే కేతిరెడ్డిని సన్మానిస్తున్న దృశ్యం

వివాహవేడుకకు హాజరైన ఫయాజ్‌బాష

తాడిపత్రిఅర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

పట్టణంలోని అబుల్‌కలాంఆజాద్ ఫంక్షన్‌హాల్, ఎస్‌వి ఫంక్షన్‌హాల్‌లో ఆదివారం జరిగిన వివాహవేడుకతో పాటు హఖిక కార్యక్రమానికి వైసిపి రాష్ట్ర నాయకులు, ఫయాజ్‌బాష ట్రస్ట్ చైర్మన్ హీరాపురం ఫయాజ్‌బాష ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.

వేడుకలో పాల్గొన్న ఫయాజ్‌బాష

రూరల్ నియోజకవర్గంలో మంత్రి నాగేంద్ర సుడిగాలి పర్యటన

బళ్లారి, జనవరి21, ప్రభాతవార్త; రాష్ట్ర యువసబలీకరణ క్రీడాశాఖ, జిల్లా ఇన్‌చార్జి మంత్రి బి.నాగేంద్ర తన సొంత నియోజకవర్గం బళ్లారి తాలూకాలో రెండు రోజులుగా విస్తృత పర్యటన చేపట్టారు. మంత్రిగా అధికార బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మం త్రి నాగేంద్ర విస్తృత స్థాయిలో రూరల్ క్షేత్రంలో వివిధ గ్రామాలను చుట్టేసి గ్రామప్రజల సమస్యలు ఆలకించారు. హాజరైన అధికారులతో అక్కడి కక్కడే సమస్యలకు పరిష్కారం చూపారు. తాలూకాలోని డి.నాగేనహళ్లి, మోకా, మించేరి, సంజీవరాయనకోట, బుర్రనాయకనహళ్లి, ఎత్తినబూదిహాళ్, ఇబ్రహీంపుర, బొబ్బకుంట, చెరకుంట తదితర గ్రామాలను సందర్శించి వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజ చేయడంతో పాటు ఆయా గ్రామాల్లో సమస్యలు ఏమిటని స్వయంగా గ్రామ స్తుల్ని కలిసి సమాచారం పొందారు. హాజరైన అధికారులకు గట్టి సూచనలు చేస్తూ త్వరితగతిన గ్రామాల్లో నెలకొన్న సమస్యలు వారం, పది రోజుల వ్యవధిలో పూర్తి చేసి తనకు సమాచారం ఇవ్వాలని చెప్పారు. జానెకుంటలో తాగునీటి సమస్య త్వరలో పరిష్కరిస్తామని, దీనికి సంబం ధించి యుద్ధ ప్రాతిపదికన పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి అయ్యే లా సంబ ంధిత అధికారులతో చర్చించి కార్యాన్ని పూర్తి చేస్తామని చెప్పారు. ఆయా గ్రామాల్లో తాగునీటి వ్యవస్థ, వైద్యసేవలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేం ద్రాలు, విద్యుత్ సరఫరా, బస్సుల సమస్య, డ్రెయినేజీ వ్యవస్థ, అభివృద్ధి తదితర అంశాలపై పైన పేర్కొన్న గ్రామాల ప్రజలు మంత్రి దృష్టికి తీసుకురాగా, అధికారులతో సమా లోచనలు జరిపిన మంత్రి త్వరితగతిన వారి సమస్యలను పరిష్కరించాలని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వపు ఐదు గ్యారెంటీ యోజనలు గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కచ్చితంగా చేరేలా చర్యలు తీసుకోవాలని, మరొకసారి పర్యటన జరిపినప్పుడు ప్రజల నుంచి గ్యారెంటీ యోజనలకు సంబంధించి ఫిర్యాదులు తనకు రాకూడదని హెచ్చరించారు. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపుకు బళ్లారి రూరల్‌లో క్షేత్రం ప్రజలు తప్పనిసరిగా సహకరిస్తారని అభిప్రాయం వ్యక్తం చేశారు.

జిల్లా మంత్రి బి.నాగేంద్ర

మూర్ఛ వ్యాధి రోగులు జాగ్రత్తలు పాటించాలి

- ప్రముఖ న్యూరాలజీ స్పెషలిస్ట్ గోపాలం శివనారాయణ

అనంతపురం అర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

మూర్ఛ వ్యాధి రోగులు మందులు వాడడంతోపాటు జాగ్రత్తలు కూడా పాటించాలని ప్రముఖ న్యూరాలజిస్టు గోపాలం శివనారాయణ తెలిపారు. జనవి జ్ఞాన వేదిక (జెవివి) నగర కమిటీ ఆధ్వ ర్యంలో టవర్‌క్లాక్ దగ్గర గల జెవివి కార్యాలయంలో ఆదివారం మూర్ఛ వ్యాధి శిభిరంను ఏర్పాటు చేశారు. ఈ వైద్య శిభిరంలో విజయవాడకు చెందిన ప్రముఖ న్యూరాలజీ స్పెషలిస్ట్ గోపా లం శివన్నారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రోగులను ఉద్దేశి ంచి మాట్లాడుతూ.. మూర్ఛ వ్యాధి అనేది మంత్ర తంత్రాలకు నాటు వైద్యానికి నయం కాని జబ్బు అని దీనికి డాక్టర్లు సూచించిన మందులనే వాడాలని అన్నారు. మూర్ఛ వ్యాధి ఉన్న రో గులు నీళ్లలో ఈదడం, డ్రైవింగ్ చేయడం వంటి విషయాలలో చాలా జాగ్రత్తలు అవసరమని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. జెవివి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ శిభిరానికి దాదాపు 120 మందికి పైగా రోగులు పాల్గొన్నారని చాలా తక్కువ మొత్తానికి రెండు నెలలకు సరిపడా మందులు ఇవ్వడం జరిగిందని కన్వీనర్ రామకృష్ణ తెలి యజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో జెవివి నగర గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ పి.ప్రసూన, డాక్టర్ హరికిషోర్, జెవివి నగర అధ్యక్షురాలు రామిరెడ్డి, ప్రసాద్‌రెడ్డి, ఎర్రిస్వామి, నూర్ మహ్మద్, మన్సూర్, శివచరణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

దేశంలో రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిన ఘనత బిజెపి ప్రభుత్వానిదే

పుట్లూరు, జనవరి 21 ప్రభాతవార్త

దేశంలో రైతాంగాన్ని తీవ్ర సంక్షోభంలోకి నెట్టిన ఘనత బిజెపి ప్రభుత్వానిదేనని ఆల్ ఇండియా కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భీమిరెడ్డి జగదీశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో జిల్లా అధ్యక్షులు మారినేని సుధాకర్‌నాయుడు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి రైతు సంఘం చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోడి వ్యవసాయ శాస్త్రవేత్త స్వామినాథన్ కమీషన్ హామీలను అమలు చేస్తానని లిఖితపూర్వక హామి ఇచ్చి మాట తప్పడం జరిగిందన్నారు. మోడి వైఖరి మార్చుకోవాలని ఈ నెల 26వతేదీన జరిగే ర్యాలీలో పార్టీలకు అతీతంగా రైతులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సభ్యత్వనమోదు నిర్వహిస్తున్న దృశ్యం

కులగణన సర్వేను పరిశీలించిన ఎంపిడిఒ

పుట్లూరు, జనవరి 21 ప్రభాతవార్త

మండలంలో జరుగుతున్న కులగణన సర్వేను ఆదివారం ఎంపిడిఒ యోగానందరెడ్డి పరిశీలించారు. ఇందులో భాగంగా మండలంలోని అరకటవేముల, కడవకల్లు సచివాల యాల పరిధిలో కులగణన సర్వేను పరిశీలించారు. ఇప్పటి వరకు 25.16 శాతం పూర్తయిందని త్వరగా పూర్తి చేయాలని సిబ్బంది, వాలంటీర్లను ఆదేశించారు. ప్రజలు కులగణనకు సంబంధించి అవసరమైన సమాచారం సచివాలయం సిబ్బందికి, వాలంటీర్లకు అందించి సహకరారించాలని ఆయన కోరారు.

కులగణన సర్వే చేస్తున్న దృశ్యం

జైశ్రీరామ్ భక్తమండలి ఆధ్వర్యంలో శ్రీరామపట్టాభిషేకం

తాడిపత్రిఅర్బన్, జనవరి 21 ప్రభాతవార్త

అయోధ్యలో శ్రీబాలరాముని విగ్రహ ప్రతిష్ఠను పురస్కరించుకుని తాడిపత్రి పట్టణంలో జైశ్రీరామ్ భక్తమండలి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు ఆదివారం శ్రీరామపట్టాభిషేకం కార్యక్రమంతో పాటు శాంతిహోమం ఘనంగా నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఈ కార్య క్రమంలో పాల్గొన్నారు. పాల్గొన్న వారికి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి ఆలయ అర్చకులు మహేష్ స్వామి, నిచ్చెనమెట్ల రాధాకృష్ణ, శ్రీచింతల వేంకటరమణస్వామి ఆలయ అర్చ కులు, ఆంజనేయస్వామి, రామాంజి, పెద్దఎత్తున భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీరామ పట్టాభిషేకం కార్యక్రమం నిర్వహించిన దృశ్యం

వృద్ధాశ్రమంలో దుస్తులు పంపిణీ

అమడగూరు, జనవరి 21 ప్రభాతవార్త

మండలంలోని గాజులపల్లి వద్దవున్న శ్రీమాతృశ్రీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు ఆదివారం దలవాయి కుటుంబసభ్యులు దుస్తులు పంపిణీ చేశారు. సంక్రాంతి పండుగను పురస్క రించుకుని తేదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు శ్

పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులను నింపేస్తాం
- పాదయాత్రలో ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

అమడగూరు, జనవరి 21 ప్రభాతవార్త

పుట్టపర్తి నియోజకవర్గంలోని 193 చెరువులను నింపేస్తామని ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి పేర్కొన్నారు. స్వర్గీయ మాజీ ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ఆర్ రైతు విజయసంకల్పయాత్రలో భాగంగా ఆదివారం ఆయన మండ లంలోని దొన్నికోటోలపల్లి, మలకవారిపల్లి, దిగువతాండ, తుమ్మల, కొత్తపేట, సదలవాండ్లపల్లి, వెంకటనారాయ ణపల్లి క్రాస్, కొట్టువారిపల్లి, ఎర్రగొండువారిపల్లి, గువ్వలపల్లి, మామి డిమాకులపల్లి, గుండువారిపల్లి మీదుగా అమడగూరు వరకు పాద యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజక వర్గంలోని 193 చెరువులకు నీరు నింపడమే ప్రభుత్వ ధ్యేయ మ న్నారు. అనేక మంది పేద రైతులు గత కొన్ని సంవత్స రాలుగా కష్టాల పాలయ్యా యని ఎంతో మంది ఆత్మహత్యలు చేసుకున్నారని అలాంటివి రాబోవు రోజుల్లో జరగకుండా రైతులు అందరూ సంతోషంగా వుండాలని హంద్రీనీవా సుజల స్రవంతి ఎత్తిపోతల పథకం ద్వారా 864 కోట్లతో 193 చెరువులకు నీటిని పూర్తి స్థాయిలో నింపుతామని, బీముభూ ములను సస్యశ్యామలం చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సతీమణి అ ్ణరెడ్డి, వైసిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి దేశాయి భారతి, సవట కుంటపల్లి భాస్కర్‌రెడ్డి, ఎంపిపి గజ్జల ప్రసాద్‌రెడ్డి, జెడ్‌పిటిసి కవితా శంకర్‌రెడ్డి, కన్వీనర్ సూరిరెడ్డి, హౌసింగ్ స్టేట్ కార్పోరేషన్ డైరెక్టర్ శేషురెడ్డి, బట్రాజుల కార్పోరేషన్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, వడ్డెర రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ ఉమారాజు, మార్కె ట్‌యార్డు వైస్‌చైర్మన్ నక్కలచెన్నప్ప, సీనియర్ నాయకులు రాజారెడ్డి, సర్పంచు లు సద్దపల్లి శ్రీధర్‌రెడ్డి, రాజు, సురేందర్‌రెడ్డి, రంగారెడ్డి, సరస్వతి శంకర్, ఆదినారాయణ, లక్ష్మీనర్సమ్మ, షబ్బీర్, ఎంపిటిసిలు, పెద్దప్పయ్య, శ్రీరాములు, నాగరాజు, లక్ష్మీపతి, ఆదినారాయణ సూర్యనారాయణరెడ్డి, స హకార బ్యాంకు అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనారా యణరెడ్డి, బొట్టుసా ్వామి, సచివాలయం కన్వీనర్లు దాదిరెడ్డి, హరినాథ్‌రెడ్డి, రాఘవరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, దొడ్డెప్ప, జయప్ప, వైద్య ఆరోగ్య సిబ్బంది, సచివాలయం సిబ్బంది, ఆర్‌డ బ్ల్యుఎస్ సిబ్బంది, డీలర్ల సంఘం నాయకులు, తదితర వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తుమ్మలలో ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే సతీమణి అపర్ణరెడ్డి

నాడు మైనార్టీలను ఓడించినప్పుడు ప్రేమ గుర్తుకు రాలేదా ప్రభాకర్ చౌదరి
- నగర అభివృద్ధి అనంతతోనే సాధ్యం - మీ జిమ్మిక్కులను మైనార్టీలు విశ్వసించరు
- టిడిపి నేతలపై వైసీపీ మైనార్టీ నేతలు విమర్శలు

అనంతపురం సిటీ, జనవరి 21 ప్రభాతవార్త

టిడిపిలో అనంతపురంలో మైనార్టీలకు అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం కల్పించారని ప్రభాకకర్ చౌదరి చేసిన వ్యాఖ్యలు హాస్యా స్పందంగా ఉన్నాయని, ఎన్నికల్లో పోటీ చేసిన మైనార్టీలపై ఇండిపెండెంట్‌గా పోటీ చేసినప్పుడు మైనార్టీల పట్ల ఈ ప్రేమ, ఆప్యాయత ఏమైందని ప్రభాకర్ చౌదరిని వైసీపీ మైనార్టీ నేతలు ప్రశ్నించారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో ఆదివారం నగర మేయర్ వసీం, వైసీపీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షులు మొఘల్ సైఫుల్లా బేగ్, వక్ఫ్ బోర్డు చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్‌లు విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. టీడీపీ నేతలు మైనార్టీల ఆత్మీయ సమావేశం పేరిట అనంతపురంలో నిర్వహించిన కార్యక్రమంలో వైసీపీ ప్రభుత్వంపైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపైన అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిపైన చేసిన వ్యాఖ్యలను ఖండించారు.

టిడిపి హయాంలో మైనార్టీలకు ఏమి చేశాము, రానున్న కాలంలో మైనార్టీలకు ఏం చేస్తామన్న వాటిపై సమావేశంలో వక్తలు మాట్లాడాల్సి ఉండగా, టిడిపి హయాంలో మైనార్టీలకు చేసిందేమీ లేదు కాబట్టి వైసీపీ ప్రభుత్వంపైన నేతలపైన విమర్శలు చశారన్నారు. మైనార్టీలకు ఏదైనా మేలు జరిగింది అంటే అది వైసీపీ ప్రభుత్వంలో ముఖ్యమంత్రి వైఎస్. జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో అనంతపురం నగరంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నాయకత్వంలో మాత్రమే సాధ్యమైందన్నారు. దేశ చరిత్రలోనే ఎక్కడా లేని విధంగా డిప్యూటీ సీఎం పదవితోపాటు నలుగురికి ఎమ్మెల్యేలుగా, ఎమ్మెల్సీలుగా, మేయర్లుగా, కార్పోరేషన్ చైర్మన్లుగా మైనారీ టీలుగా అవకాశం కల్పించిన ఘనత ముఖ్యమంత్రికి మాత్రమే దక్కిందన్నారు. టిడిపి సమావేశంలోనే రూ.5వేల కోట్లుమైనార్టీలకు ఇచ్చామని ఆ పార్టీ నేతలు చెప్పారని, రూ.25వేల కోట్లు వైసీపీ పాలనలో మైనార్టీ లకు ఆర్తిక లబ్ది చేకూరిందని, దీనిని బట్టే ఎవరి హయాంలో మైనార్టీలకు మేలు చేకూరిందో మైనార్టీలంతా గుర్తుంచుకు న్నారన్నారు. అదే విధంగా గతం లో ఐదేళ్ల పా టు ఎమ్మెల్యేగా పని చేసిన ప్రభా కర్ చౌదరి ఏనాడూ నగర అబి వృద్ధిని పట్టించుకోకుండా గ్రూ పు రాజకీయాలకే పరిమితవ ుయ్యార న్నారు. అందుకు భిన్నంగా అర్బన్ ఎమ్మెల్యే తన నాలుగేళ్ల 8 నెలల పాలన లో రూ.800 కోట్లతో నగరాభివృద్ధి చేపట్టారన్నారు. రెండేళ్లపాటు కరోనాతో సమయం గడిచినా మిగిలిన కాలంలోనే చేసిన అభివృద్ధి చిన్న పిల్లాడిని అడిగినా చెబుతున్నారన్నారు. మైనార్టీల సంక్షేమం కోసం వైసీపీ ప్రభు త్వం కృషి చేస్తోందని ఓటు బ్యాంకు రాజకీయం కోసం టిడిపి పని చేస్తోందన్నారు. అనంతపురం నగరంలో మైనార్టీల హాస్టల్ టిడిపి హయాం లో ప్రారంభమై టిడిపి హయా ం లోనే రద్దు అయిందని గతం లోనే ఇదే అంశాన్ని తాము కూడా ప్రస్తావించామనానరు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమంపై ఎవరి హయాంలో ఏమి జరిగిందో చర్చించేందుకు తాము సిద్ధమని మీరు సిద్ధమా అని వారు ప్రశ్నించారు. టిడిపి నేతలు ఎన్ని జిమ్మిక్కులు చేసినా మైనార్టీ లంతా వైసీపీ వెంట ఉన్నారని వారు స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో మైనార్టీలంతా వైసీపీ వెంటనే నడుస్తారని వారు ధీమా వ్యక్తం చేశారు. సామవేశంలో మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి మహబూబ్ బాషా, 37వ సచివాలయ కన్వీనర్ షేక్ జావిద్‌లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వైసీపీ మైనార్టీ నేతలు

సీయం జగన్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జాయింట్ కలెక్టర్
-పనులు వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించిన కేతన్‌గార్గ్

ఉరవకొండ, జనవరి 21 ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి వైఎస్సార్ ఆసరా కార్యక్ర మంలో పాల్గొనడానికి ఈనెల 23న ఉరవకొండకు వస్తున్న సందర్భం గా పట్టణంలోనే జరుగుతున్న ఏర్పాట్లను ఆదివారం జిల్లా జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్ పరిశీలించారు. అనంతపురం రోడ్డులో గల భారత్ పెట్రోల్ బంకు వద్ద ఏర్పాటు చేస్తున్న సభాస్థలి నుంచి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేస్తున్న హెలిప్యాడ్ వరకు కొనసాగుతున్న పనులను ఆయన పరిశీలిం చారు. ఈ సందర్భంగా బారికేడింగ్, విద్యుత్, పెయింటింగ్, పారిశుద్ధ్యం, హెలి ప్యాడ్ పనులు, అప్రోచ్ రోడ్లు మోదలైన వాటిని వేగంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అనం తపు రం నగరపాలక సంస్థ కమీషనర్ మేఘస్వరూప్, ఆర్డీఓలు శ్రీనివాసు లురెడ్డి, రాణి సుస్మిత, డీఎస్పీ నరసింగప్ప, తహశీల్దార్ శ్రీధ ర్‌మూర్తి, ఎంపీడీఓ అమృత్‌రాజ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి : ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డి ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్‌రెడ్డి పర్యటన ఏర్పాట్లను ఆదివారం పరిశీలించారు. హెలిప్యాడ్ నిర్మాణం మోదలు, పారి ్కంగ్ స్థలాలు, జాతీ య రహదారి పక్క న సభాస్థ లిను పరిశీలించిన ఆయన అక్కడి అది కారు లకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్‌తో ఆయన కొద్దిసేపు ముచ్చటించి ఏర్పాట్లపై చర్చించారు. అనం తరం వై.శివరా మిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి హోదాలో తొలిసారి జగన్మో హన్‌రెడ్డి ఉరవకొండకు వస్తున్నారని ఆయన పర్యటనను విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. ఆయన వెంట స్థానిక వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఉరవకొండలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్

హెలిప్యాడ్ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి

అనంతపురంలో ఘనంగా 10కె రన్, 5కె వాక్, కమ్యునిటీ రన్

అనంతపురం, జనవరి 21 ప్రభాతవార్త బ్యూరో

అ న ం త ప ు ర ం - జ న వ రి 21 అనంతపూర్ అల్ట్రా మారథాన్ తొమ్మిదవ ఎడిషన్ ఆదివారం అనంతపూర్‌లో 10కె పరుగు, 5కె నడక, కమ్యునిటీ పరుగు తో ప్రారంభమైంది. అనంతపుం ం జిల్లా కలెక్టరేట్ నుంచి ప్రారం భమైన అనంతపూర్ 10కె పరుగు, 5కె నడక ఈవెంట్లను అనంతపురం సూపరి ంటెండెంట్ ఆఫ్ పోలీసు కెకెఎన్ అన్బురాజన్, మున్సిపల్ కార్పోరే షన్ కమిషనర్ వై.మేఘ స్వరూప్, అనంతపురం జెపిపి సిఇఓ వైఖోమ్ నైడియా దేవి, ఆర్డిటి ప్రోగ్రామ్ డైరెక్టర్ మాంఫో ఫెర్రర్, ఆర్డిటి మహిళా సాధికారత డైరెక్టర్ విశాల ఫెర్రర్, జువాన్ మాన్యువల్ వైరా (అల్ట్రా రన్నర్) ప్రారంభించారు. ఈ సంవత్సరం మొదలుపెట్టిన 5కె వాక్ అనే కొత్త ఈవెంట్‌లో 120 మంది పాల్గొని విజయవంతం చేశారు. అనంతపురం 10కె రన్‌రెండో ఎడిషన్ విజయవంతమైంది. ప్రపంచ వ్యాప్తంగా రన్నర్లు ఈ ఈవెంట్‌లో పాల్గొన్నారు. అల్ట్రా మారథాన్ ఈవెంట్‌లు ఆంధ్రప్రదేశ్, తెలం గాణా రాష్ట్రాల్లోని గ్రామీణ వర్గాలకు మద్దతుగా ఆర్డిటి చేస్తున్న ప్రయత్నాలకు సంఘీభావం తెలియజేస్తున్నాయి. 10కె రన్, 5కె నడక తరువాత, అనంతపురం కమ్యునిటీ రన్ 9:30 గంటలకు అల్ట్రా మారథాన్ రన్నర్స్, ఆర్డిటి సమ్మిళిత పాఠశాలల నుంచి 120 మంది విద్యార్థు లో అనంతపురం స్పోర్ట్స్ విలేజ్ వద్ద 3 కి.మీ ట్రాక్‌లో పరుగెత్తారు. ఉదయం 7 గంటలకు, జిల్లా కలెక్టర్ వద్ద జరిగిన ప్రారంభ కార్యక్రమంలో రన్నర్స్‌ని ఉద్దేశించి సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ కెకెఎన్ అన్బురాజన్ మాట్లాడుతూ.. సామాజిక సేవ చేయడంతోపాటు శారీరక శ్రమ కూడా ము ఖ్యమని రన్నింగ్ ద్వారా అనంతపురం ప్రజలలో చైతన్యం తీసుకురావడం ఆర్‌డిటి నుంచి ఒక గొప్ప చొరవ, సామాజిక రంగం నుంచి ఇలాంటి చొరవలకు ఎల్లప్పుడూ సా ్వగతం, ఇక్కడ పరిగెత్తడానికి సిద్ధంగా ఉన్న రన్నర్స్ అందరూ బాగా ఆనందించాలి అని కోరుకుంటున్నాను అని అన్నారు. కేవలం క్రీడల కోసమే కాకుండా ఆర్డిటి కార్యక్రమాలకు సంఘీభావం తెలిపేందుకు చాలా మంది ఇక్కడకు రావడం మాకు సంతోషంగా ఉంది అని ఆర్‌డిటి ప్రోగ్రామ్‌డైరెక్టర్ మాంఫో ఫెర్రర్ అన్నారు.

10కె రన్, 5కె, వాక్, కమ్యునిటీ రన్ నిర్వహిస్తున్న దృశ్యాలు

అన్ని వర్గాల అభ్యున్నతికి కుల గణన సర్వే
ప్రత్యేక అధికారి మల్లికార్జునప్ప,ఎంపిడిఓ వై.పుల్లయ్య

అనంతపురం రూరల్, జనవరి 21 ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన కులగణన సర్వే ద్వారా అన్ని వర్గాల అభ్యున్నతికి దోహదపతుందని మండల పత్యేక అధికారి మల్లికార్జునప్ప, ఎంపి డిఓ వై.పుల్లయ్య పేర్కొన్నారు. ఆదివారం మండలంలో జరుగు తున్న కుల గణన సర్వేను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులగణనను పార దర్శకంగా చేపట్టాలని ప్రతి కుటుం బాన్ని సర్వే చేయాలన్నారు. నిర్దేశిత గడువులోపు సర్వేను పూర్తి చేయాలని సచివాలయ ఉద్యోగులు,వలంటర్లీలకు వారు ఆదేశించారు. ఈ కులగణన ద్వారా ప్రజల సంక్షేమ అభివృద్ధి కార్య క్రమాలు, పథకాల అమలు కోసం జనా భా ప్రాతిపదికన అవసరమైన బడ్జెట్ కేటాయింపు.వి ధాన నిర్ణయాలు అమలు చేయడానికి మరింత సులువుగా ఉంటుందన్నారు.

కుల గణన సర్వేను పరిశీలిస్తున్న పత్యేక అధికారి,ఎంపిడిఓ

పేద కుటుంబానికి నిత్యసురభి ఆపన్నహస్తం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 21 ప్రభాతవార్త

అనారోగ్యంతో బాధపడుతూ కుటుంబాన్ని భారంగా గుడుపుతున్న బుజ్జన్న అనే కుటుంబానికి నిత్య సురభి ఆపన్న హస్తం అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది. అనంతపురం నగరంలోని ఇంది రానగర్‌కు చెందిన బొజ్జన్న, నాగ మ్మ దంపతులు అనారోగ్యం దృష్ట్యా తీవ్ర మౌన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలుసుకున్న నిత ్యసురభి చారిటబుల్ ట్రస్ట్ వ ్యవస్థా పకులు నిర్మలమురళి వారిని కలిసి ఆ పేద కుటుంబానికి అవసరమైన నిత్యావసరసరుకులు, డబ్బును అందచేసి గొప్ప మనసును చాటుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆపదలో, అవసరంలోను వున్న వారిని ఆదు కోవడం మనిషి యొక్క జీవిత బాధ్యతను గుర్తు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ వీలున్న వారికి సహాయం చేయాలని ఆమె కోరారు. ఈ కార్య క్రమంలో ట్రస్ట్ సభ్యులు యమునా, మురళి, తదితరులు పాల్గొన్నారు.

సరుకులు అందచేస్తున్న దృశ్యం

భవిష్యత్తు మనదే.. గెలుపే లక్ష్యంగా కలిసికట్టుంగా ముందుకెళ్ళండి
- 24న జయహో బిసి సదస్సును జయప్రదం చేయండి
- టిడిపి శ్రేణులకు ఉద్భోందించిన టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్

పామిడి, జనవరి 21 ప్రభాతవార్త

రాబోవు ఎన్నికల్లో వైసీపీకి చరమగీతం పాడేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని భవిష్యత్తు మనదే అని పార్టీ గెలుపే లక్ష్యంగా కలిసికట్టుగా సైని కుల్లా కృషి చేయాలని గుంతకల్లు టిడిపి ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే జితేం ద్రగౌడ్ టిడిపి శ్రేణులకు ఉద్భోదించారు. పట్ట ణంలోని మాజీ ఎంపీపీ ఆంజ నేయులుగౌడ్ స్వగృహం నందు ఆది వారం సాయంత్రం టిడిపి కార్య కర్తల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే జితే ం ద్రగౌడ్ మాట్లాడుతూ వైసీపీ అధికా రాన్ని చేపట్టగానే బిసిలతో పాటు అన్ని వర్గాల ప్రజలకు రక్షణ కరువైందని పాలకులు జీవించే హక్కులను కాలరా స్తున్నారని ద్వజమెత్తారు. టిడిపి హాయంలోనే బిసిలకు పెద్దపీట వేస్తూ రాజకీయ ప్రాధా న్యత కల్పించటం జరిగిందన్నారు. చంద్రబాబుతోనే రాష్ట్రాభి వృద్ధి అన్ని వర్గాల అభు య్యన్నతి సాద్యం అన్నారు. ఈనెల 24న పామిడి రెహమత్ పంక్షన్ హాల్ నందు జయ హో బిసి సదస్సు జరుగుతుందని పట్టణం, రూర ల్ ప్రాంతాల బిసి సోదరులు శ్రేణులు పెద్దఎత్తున తరలిరా వాలని తెలియజేస్తూ బాబు మ్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని ప్రతిగ్రామం, ప్రతి వార్డుల్లో నిర్వహిస్తూ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య విధానాలను ప్రజలకు వివరి స్తూ టిడిపిని గెలిపించి చంద్రబాబునా యుడును మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని కోరాలని జితేంద్రగౌడ్ పిలుపునిచ్చారు. అంతకుముందు ఈడిగ సాధికార కమిటీ జిల్లా ఉపాద్యక్షులు గాధిలింగప్పగౌడ్ మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్‌ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో టిడిపి గుంతకల్లు నియోజకవర్గ యువనాయకులు ధర్మతేజ్ గౌడ్, రైతు విభాగం రాష్ట్ర కార్యదర్శి బొల్లు శ్రీనివాసరెడ్డి, జిల్లా అధ్యక్షులు ఎం.హెచ్. లక్ష్మినారాయణరెడ్డి, పార్టీ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు జింకల రామకృష్ణ, వడ్డేశివ, జిల్లా కార్యదర్శి రాజేష్ నాయక్, నగరపంచాయతీ మాజీ చైర్మెన్ గౌస్‌ఫీర, మైనార్టీ విభాగం జిల్లా కార్యదర్శి మహ మ్మద్‌రఫీ, ఎస్సీసెల్ జిల్లా అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు, ఈడిగ సాధికార కమిటీ జిల్లా ఉపాద్య క్షులు గాదిలింగప్పగౌడ్, సీనియర్ నాయకులు పాళ్యం నారాయణ స్వామి, రామగిరి ఆనంద్, కరూరు శివశం కర్, పి,కొండిపురం శ్రీని వాసులు, యువజన విభాగం అధ్యక్షులు రమేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్.

జితేంద్రగౌడ్‌ను సత్కరిస్తున్న ఈడిగ సాధికార కమిటీ ఉపాద్యక్షులు గాదిలింగప్పగౌడ్.

ఉరవకొండ సీఎం సభకు పార్టీలకతీతంగా భారీగా తరలిరండి
- ఎంపిపి నారాయణరెడ్డి, జెసిఎస్ మండల కన్వీనర్ దేవేంద్ర, మండల కన్వీనర్ బైరెడ్డి రామచంద్రారెడ్డి
- జనరల్ సెక్రెటరీ తోపుదుర్తి రామాంజినేయులు పిలుపు

కూడేరు, జనవరి 21 ప్రభాతవార్త

స్థానిక మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయం ఎంపిపి నారా య ణరెడ్డి కార్యాలయములో వైఎస్ఆర్‌సిపి సర్పంచులు ఎంపిటిసిలు వివిధ పార్టీ అను బంధ సంఘాల నాయకులు ముఖ్య నాయకులు కార్యకర్తలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ప్రతి గ్రా మం నుంచి మహిళలు పార్టీ నాయకులు అభిమానులు కార్యకర్తలు భారీగా తరలిరావాలని నాయకుల సమావేశంలో తెలియజేశారు. ముఖ్యంగా చదువు కోనుచున్న విద్యార్థినీ, విద్యార్థులు యువత తరలిరావాలని, వైసీపీ అధినేత మన ప్రియ తమ నేత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ఆర్‌సిపి జగన్‌మోహన్‌రెడ్డి ఉరవకొండ నియోజకవర్గంలో మంగళవారం చేపడుతున్న వైఎస్ఆర్ ఆసరా సభకు మద్దతుగా స్వచ్ఛందంగా తరలి రావాలని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నియు నెరవేర్చిన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మరొకసారి ముఖ్యమం త్రిగా, అలాగే ఉరవకొండ నియో జకవర్గం ఎమ్మెల్యేగా వై.విశ్వే శ్వర్‌రెడ్డిని వేల ఓట్లు మెజార్టీతో గెలిపించి ఉరవ కొండ చరిత్రను తిరిగి రాయాలని నాయకులు ఈ సందర్భంగా నాయకులను కోరా రు. ఈ కార్యక్రమంలో వైఎస్ ఆర్‌సిపి పార్టీ నాయకులు కలగ ళ్ల భాస్కర్‌రెడ్డి, ఇప్పేరు ఎంఎటిసి రమేష్, అంతరగంగా నరసింహులు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, కలగల్ల రాచన్నగౌడ్, మాజీ సర్పంచు రాగేకిష్టప్ప, ఏరికిల ధను ంజయ రాజావలి నాగిరెడ్డిపల్లి దుర్గం జయప్ప, పుల్లన్న, తదితరులు నాయ ుకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిపి నారాయణరెడ్డి

కాపు సంక్షేమ సేన మహిళ విభాగం అధ్యక్షురాలిగా పేరూరు మహాలక్ష్మి నియామకం

అనంతపురం ఓల్డ్‌టౌన్, జనవరి 21 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా కాపు సంక్షేమ సేన మహిళా విభాగం అధ్యక్షురాలిగా అనంతపురం నగరానికి చెందిన పేరూరు మహాలక్ష్మిని నియమించినట్లు ఆ సంఘం అధ్యక్షులు కాసెట్టి సంజీవరాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. రా ష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు జిల్లా సంఘం బలోపేతంలో భాగంగా మహిళా కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు ఆయన పేర్కొన్నారు. మహిళా కమిటీ గౌరవాధ్యక్షురాలిగా అనసూయ, ఉపాధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, రామిశెట్టి అంబి కా, ఉమా, ప్రధాన కార్యదర్శిగా మధుమిక, కార్యదర్శిగా మధులిక, అనం తపురం నగర అధ్యక్షురాలిగా కాశెట్టి సావిత్రి, నగర ఉపాధ్యక్షురాలిగా జక్కిరె డ్డి పద్మావతి, నగర కార్యదర్శిగా గుత్తి సుమలతలను నియమించినట్లు ఆయ న తెలిపారు. ఈ కార్యక్రమానికి కాపు సంక్షేమ సేన రాష్ట్ర నాయకులు పేరూ రు శ్రీనివాసులు, ఉమ్మడి అనంతపురం జిల్లా కో ఆర్డినేటర్ గ్రంధి దివాకర్, గౌరవ సలహాదారులు వెన్నెల క్రిష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు అర్జా శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి తోట ప్రకాష్, జిల్లా కార్యదర్శుల పున్నం శ్రీధర్, రామకృష్ణ, మనేరి సురేష్, గం టా రామాంజినేయులు, జిల్లా రై తు విభాగం అధ్యక్షులు జక్కి రెడ్డి ఆదినారాయణ, శింగనమల ని యోజకవర్గం వర్కింగ్ ఇన్‌చార్జ్ చొప్ప చంద్రశేఖర్, అనంతపురం అర్బన్ నియోజవర్గం ఇన్‌చార్జ్ పున్నం రమేష్, ఉపాధ్యక్షులు జక్కిరెడ్డి రామమోహన్, కార్యదర్శి తోట మో హన్, కుల పెద్దలు లక్ష్మన్న, రామాంజినేయులు, నాగేంద్రప్రసాద్, ముదిగు బ్బ కాపు సంక్షేమ సేన మండల అధ్యక్షులు కావేటి అశోక్, శ్రీసత్యసాయి జి ల్లా కార్యదర్శి కోన చంద్రశేఖర్, ఆదినేని రామాంజినేయులు పాల్గొన్నారు.

నియామక ఉత్తర్వులను అందుకుంటున్న పేరూరు మహాలక్ష్మి

కోడికత్తి శ్రీనుకు బెయిల్ ఇస్తారా విచారణ జరుపుతారా..?
- సీఎం సభకు ఎస్సీ, ఎస్టీలు కలిసివచ్చి శ్రీనుకు న్యాయం చేయాలని కోరుదాం..
- దళితులంటే జైలుల్లో మగ్గాల్సిందేనా.. సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జనవరి 21 ప్రభాతవార్త

దళితులు నేరం చేశారో లేదో తెలియదు కానీ ఏళ్ల తరబడి జైల్లో మగ్గిపోతున్నారని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి మండి పడ్డారు. ఆదివారం నగరంలోని భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రమం ముందు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై దాడికి పాల్పడ్డారని ఆరోపణలతో ఐదేళ్లుగా జైల్లో మగ్గిపోతున్న కోడి కత్తి కేసు నింధితుడు శ్రీనుకు వెంటనే బెయిల్ మంజూరు చేయాలని లేదంటే విచారణ వేగవం తమైనా జరపాలని కోరుతూ జేఏసి ఆధ్వర్యంలో ప్లకార్డులు చేతబట్టి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సాకే హరి మాట్లాడుతూ.. అత్యంత కట్టుదిట్టమైన భద్రత నిఘా పర్యవేక్షణలో విమానాశ్రమంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై కోడికత్తితో దాడి జరిగిందంటూ చెబుతున్నారు. వందలాది మంది సమక్షంలో వ్యక్తిగత భద్రతా సిబ్బంది ఉండగా దాడి చేసిన నిందితున్ని గుర్తించినప్పుడు కోర్టులో సాక్ష్యం ఎందకు చెప్పలేకపోతున్నారని ప్రశ్నించారు. ఇప్పటికైనా శ్రీనుకు న్యా యం చేయాలని లేదంటే ఎస్సీ, ఎస్టీల ను కలుపుకుని పెద్ద ఎత్తున రా ష్ట్ర వ్యా ప్త ఉద్యమంగా మారుస్తామని హెచరి ంచారు. ఈ కార్యక్రమంలో ఎరు కుల ప్రజా సంక్షేమ సేవా సమితి రాష్ట్ర అ ధ్యక్షులు కావెటి ఉమా మహేశ్వరి, బిసి నాయకులు ఈశ్వరయ్య, ఆర్టిసి కెపి రాజు, జేఏసి నాయకులు రామ కృ ష్ణ, నారాయణస్వామి, ఓబులేసు, శ్రీని వాస్, గోవింద్, బాలు, కళ్యాణ్ మురళీ, రఘు తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న సాకే హరి తదితరులు

మతం మత్తులో పడకండి - అభివృద్ధి చేసే నాయకుడినే ఆదరించండి

కదిరి, జనవరి 21 ప్రభాతవార్త

వచ్చే ఎన్నికల్లో కదిరి నియోజకవర్గ ప్రజలు మతం మత్తులో పడకుండా అభివృద్ధి చేసే నాయకుడినే ఆదరించాలని ట